నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
20 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

## అద్దంకి విజయాన్ని సీఎంకు కానుకగా ఇద్దాం: సుబ్బారెడ్డి



12 లో...



# బాలినేని మౌనం వీడాలి

### సంతనూతలపాడు రాజ'కీ'యంలో వైకాపా క్యాడర్

### ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా ఇన్‌ఛార్జిని నియమిస్తారా?

### మంత్రి నాగార్జునకు బాలినేని రూపంలో సెగ

### తెరపైకి మాజీ ఇరిగేషన్ అధికారి వీరరాజు, డాక్టర్ జీవన్‌లు

### అధిష్టానం పరిశీలనలో డాక్టర్ టి.నరసింహారావుకు అవకాశం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై క్యాడర్‌లో అసంతృప్తి నెలకొంటుంది. సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ఇన్‌ఛార్జిల మార్పును నియోజకవర్గంలోని వైకాపా శ్రేణులు పెదవి విరుస్తున్నారు. తమ ప్రాంతంలో ఎవరి ప్రమేయం లేకుండా.. అభిప్రాయం తెలుసుకోకుండా ఎలా మార్పు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. జిల్లా వైకాపాకు పెద్దదిక్కుగా ఉన్న బాలినేని చెబితేనే తాము ముందుకు వెళుతామని బాలినేని బాధ్యత తీసుకొని సంతనూతలపాడును నడిపించాలని ఆ నియోజకవర్గంలోని వైకాపా నాయకులు కోరుతున్నారు.



సంతనూలపాడు వైకాపా ఇన్‌చార్జ్ మార్పుతో ఆ నియోజవకర్గంలో గందరగోళం నెలకొంది. ఎవరి ప్రమేయం లేకుండా మూడు దశాబ్దాలుగా బాలినేని సూచనతో ముందుకు వెళుతున్న సంతనూతలపాడులో బాలినేని ప్రమేయం లేకుండా ఎలా మారుస్తారని వైకాపా క్యాడర్ ప్రశ్నిస్తుంది. దీంతో సంతనూతలపాడు వైకాపాలో అసమ్మతి సెగ బాలినేని రూపంలో మంత్రి మేరుగ నాగార్జునకు తగిలింది. దీంతో సంతనూతలపాడు విషయంలో మిగతా 3లో



12 లో...

## 'యువగళం' సభకు వేళాయే




# జస్వంత్ రెడ్డి త్యాగాన్ని గుర్తించిన సీఎంకు ధన్యవాదాలు: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: అమరులైన వీర సైనికుల కుటుంబాలను ఆదుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు. వీరోచి తంగా ఉగ్రవాదులతో పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించి మరణానంతరం గల అవార్డ్ అయినటువంటి శౌర్య చక్ర పొందిన వీర సైనికుడు మరుప్రోలు జస్వంత్ రెడ్డి త్యాగాన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ధైర్య సాహసాలు చూపించి ఉగ్రవా దులను మట్టి కరిపించి శౌర్య చక్ర అవార్డ్ పొందినందుకు గాను ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమరుడైన సైనికుడి కుటుంబాన్ని ఆదుకోవటం కోసం అరవై లక్షల రూపాయలు విడుదల చేసిన జీ ఒ కాపీని జస్వంత్ రెడ్డి తల్లితండ్రులకు అందిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ శీల. కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కలెక్టర్ రంజిత్ బాషా ని శౌర్య చక్ర అవార్డ్ గ్రహీత జస్వంత్ రెడ్డి ఖ్యాతిని తెలియజేసే విధంగా వీర సైనికుడి విగ్రహాన్ని బాపట్ల పట్టణంలో నెలకొల్పడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరగా, కలెక్టర్ రంజిత్ బాషా సానుకూలంగా స్పందించారని ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జస్వంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఉపాధ్య క్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు, తోట దుర్గారావు, రుకమధరావు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సద్వినియోగపర్చుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలో రానున్న శని,ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకునే విధంగా పార్టీల నాయకులు ప్రజలకు తెలియజేయాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి జె మోహన రావు తెలియజేశారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీల నాయకులను కొత్త ఓటర్ల నమోదు, అంశాలపైచర్చిం చారు. సమావేశంలో తహసీల్దారు నాగరాజు, వైసిపి నాయకులు గాదె శివరామ కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు వాకా శేషుబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ




కర్లపాలెం ,మేజర్‌న్యూస్ సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ, బాపట్ల వారి ఆధ్వర్యంలో మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన కర్లపాలెం మండలం చింతాయపాలెం, గణపవరం ఎస్టీ కాలనీలలోని 80 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన ప్రదీప్ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో చాలా కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి మా సంస్థ ద్వారా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని,నిరుపేద కుటుంబాలకు మా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారిగా ఉంటుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బడుగు కిషోర్, మర్రిపాల నాగరాజు, కా కుమాను రామకృష్ణ మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

- ◆ రూ.6.64 లక్షలు వసూలు
- ◆ 109 మందిపై కేసు నమోదు



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత దాడులు నిర్వహించారు. 3,334 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 109 మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి రూ.6,64,160లు జరిమానా విధించినట్లు బాపట్ల విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి. ఆంజనేయులు తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ముగ్గురు వినియోగదారుల నుంచి రూ.6500లు, అదనపు లోడు వినియోగిస్తున్న 97 సర్వీసులను గుర్తించి వారి నుంచి రూ.5,87,660లు జరిమానా విధించామన్నారు. బ్యాక్ బిల్లింగ్‌కు పాల్పడిన 8 మంది నుంచి రూ.50 వేలు, ఫిల్ఫరేజ్ ఆఫ్ ఎనర్జీ కేసులో రూ.20 వేలు జరిమానా విధించామన్నారు. వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆంజనేయులు హెచ్చరించారు. దాడుల్లో గుంటూరు, బాపట్ల, చెరుకుపల్లి, నగరం ప్రాంతాల అధికారులు కెవిఎల్ మూర్తి, పివిఆర్ మల్లిఖార్జునరావు, ఎ. శివనాగిరెడ్డి, ఆర్ విజయ్ శ్రీనివాస్, బి. హరిప్రసాదరావు, ఎండి నాగుల్‌మీరా, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులు రాంప్రసాద్ బిస్మిల్,అష్ఫాఖుల్లా ఖాన్ ల 96వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:భారతదేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభాన్ని అధిరోహించిన రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ ధన్యులు అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన రాంప్రసాద్ బిస్మిల్ మరియు అష్ఫాఖుల్లా ఖాన్ ల 96 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. రాంప్రసాద్ బిస్మిల్ స్వాతంత్ర్యం కోసం హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సమస్థను స్థాపించారన్నారు. ఆయుధ సంపత్తి కోసం బ్రిటిష్ ప్రభుత్వం తమ ఖజానాలో దాచటానికి తీసుకు వెళుతున్న ధనాన్ని ఉత్తరప్రదేశ్ లోని కాకోరి స్టేషన్ దగ్గర రైలు దోపిడీ చేసి హస్త గతం చేసుకున్నారన్నారు. ఈ కారణంగా రాంప్రసాద్ బిస్మిల్ ను గోరఖ్ పూర్ జైల్లో అష్ఫాఖుల్లాఖాన్ ను ఫైజాబాద్ జైలులో 19 డిసెంబర్ 1927 వ తారీఖున ఉరితీసారని వివరించారు .ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అష్ఫాఖుల్లా ఖాన్ దేశ స్వాతంత్రాన్ని ప్రాణాల కన్నా మిన్నగా భావించిన త్యాగమూర్తి అన్నారు. సర్వమత సామరస్యాన్ని కాంక్షించిన మానవతా మూర్తి అని ప్రశంసించారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ బిస్మిల్ మరియు అష్ఫాఖుల్లా ఇరువురు హిందీ ఉర్దూ భాషల్లో గొప్ప కవులని ఎన్నో దేశభక్తి గీతాలు రచించి యువతలో స్ఫూర్తి నింపారని తెలియజేశారు. ఈ సభలో ఆదం షఫీ ఎన్ కృష్ణ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీనివాస మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు రాంప్రసాద్ బిస్మిల్ మరియు అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## 104 వైద్య శిబిరం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పి.హెచ్.సి లపరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలుసద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్యతేజ తెలిపారు మంగళవారం గాంధీనగర్ లో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ,షుగర్, గర్భిణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్,బిపి,ఈసీజీ, పలు పరీక్షలు నిర్వహించారు ఇతర వ్యాధులకు సంబంధించి142 మందికి ఉచిత సేవలు అందించారు.ఈకార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి సంధ్య ,ఏఎన్ఎం సంధ్య,సూపర్వైజర్ సువార్త, సీ హెచ్ ఓ విజయలక్ష్మి ఆశా వర్కర్లు వసంత, నాగలక్ష్మి, రేణుక 104 సిబ్బందికుటుంబరెడ్డి, రవి వరప్రసాద్ పాల్గొన్నారు. బుధవారం ఈపురులో104 వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు.

## వి.వి. ప్యాట్ పైన ఓటింగ్ విషయంలో ప్రజలకు అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర ఎన్నికల కమిషన్ వి.వి. ప్యాట్ పైన ఓటింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ లో ఈవీఎం డిమాన్ స్ట్రేషన్ సెంటర్ 92 బాపట్ల అసెంబ్లీ సెగ్మెంట్ 15 బాపట్ల ఎస్సి పార్లమెంటరీ కాన్స్టిట్యూఎన్సీ అవగాహన కార్యక్రమం తహసిల్దార్ చిన్నం సుధారాణి ప్రారంభించారు. వీఆర్వో డి. షాలిని, వై సుధారాణి వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని తమవంతుగా ప్రజల్ని ఓటింగ్ విషయంలో చైతన్యపరచారు. ఈ సందర్భంగా కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈవీఎం అనేది పోలింగ్ అధికారి వద్ద ఉంచబడిన కంట్రోల్ యూనిట్ మరియు ఓటింగ్ కంపార్ట్‌మెంట్ లోపల ఉంచబడిన బ్యాలెట్ యూనిట్‌ని కలిగి ఉంటుందని కంట్రోల్ యూనిట్‌లోని బ్యాలెట్ బటన్‌ను నొక్కడం ద్వారా బ్యాలెట్‌ను విడుదల చేయడం పోలింగ్ అధికారి పాత్ర. ఇది ఓటరు ఎంపిక చేసుకున్న అభ్యర్థి మరియు గుర్తుకు ఎదురుగా బ్యాలెట్ యూనిట్‌లోని నీలిరంగు బటన్‌ను నొక్కడం ద్వారా ఓటరు తన ఓటు వేయడానికి అనుమతిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు,ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, వైఎస్ఆర్సిపి ఇనగులూరి మాల్యాద్రి,కాంగ్రెస్ పార్టీ నుండి ధోనెపూడి రవి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏనిమిదవ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసనలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: అంగన్వాడీ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారంతో ఏనిమిదవ రోజుకు చేరాయి.గత వారం రోజుల నుంచి చేపడుతున్న అంగన్వాడీ వర్కర్ల నిరసన ప్రదర్శన మంగళవారం వంటావార్పు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకే ఇస్తామన్న హామీలను మాత్రమే తాము అడుగుతున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు బసవమ్మ,విజయ, రెబమ్మ,జయప్రద తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగ భట్టిప్రోలు మండల పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు మండల కార్యాలయాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన 8వ రోజు చేరాయి.

## డ్రోన్ పైలట్ శిక్షణకు ఎంపికైన వ్యవసాయ విద్యార్థులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవసాయ విద్యలో భాగంగా రైతుల సంక్షేమ కోసం వ్యవసాయ విద్యార్థులకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇవ్వడానికి ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఇన్చార్జి డా. ఎస్.ఆర్. కోటేశ్వరరావు అన్నారు. తమ కళాశాలకు చెందిన 5 మంది బి.యస్సీ. మూడవ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు ఈ శిక్షణకు ఎంపికయ్యారని, ఈ శిక్షణ గుంటూరులోని లామ్ నందు ఇవ్వబడుతుంది ఆయన వివరించారు. డి.జి.సి.ఏ. ఆథరైజ్డ్ రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ద్వారా ఈ శిక్షణ ఈ నెల 20 నుండి 31 వరకు 12 రోజుల పాటు ఇవ్వబడుతుందని తెలిపారు. డ్రోన్ పరికరం ద్వారా పంట చేలలో విత్తనాలు నాటుట, ఎరువు మందులు మరియు పురుగు మందులను చల్లుటలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ విధానం రైతులకు కూలీ ఖర్చులను తగ్గించడమే కాక తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయ సంబంధిత పనులను సులభంగా చేయడానికి మరియు సాంకేతికంగా వ్యవసాయ పురోగతిని సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. పూర్తి మెరిట్ ఆధారంగా ఈ శిక్షణకు వీరిని ఎంపికజేయడం జరిగిందన్నారు. సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఐ.డి.పి) లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ సెన్సార్స్ అండ్ స్మార్ట్ అప్లికేషన్స్ రీసెర్చ్ ఇన్ అగ్రికల్చర్ (అప్సర) కేంద్రం ద్వారా ఈ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.డి.పి., ఎన్.ఏ.హెచ్.ఏ.పి. కో ఆర్డినేటర్లు డా. కె. చంద్రశేఖర్, డా. వి. సీతారాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కారు నిర్లక్ష్యం వీడాలి

## డిమాండ్లు పరిష్కరించాలని 8వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

## కలెక్టరేట్ వద్ద 'వంటా - వార్పు'తో నిరసన





ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ వద్ద సమ్మెలో భాగంగా వంట -వార్పు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు కే. శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వరకు స్నేహం డిమాండ్ల పరిష్కరించడంలో కాలయాపన చేస్తా ఉండే రానున్న రోజుల్లో అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే వివిధ రూపాల్లో కార్యచరణ ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమ ఆందోళన చేపడుతావ్ అని తెలిపారు. ఏఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎమ్మెస్ సాయినాథ్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ప్రకాశం జిల్లా కమిటీ నుండి పూర్తి సంఘీభావం తెలియజేస్తూ మీ చేసే పోరాటానికి ప్రత్యక్షంగా పాల్గొంటామని మీ డిమాండ్ పరిష్కారం ఎంతవరకు మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఏ.పీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాస్తున్న అంగన్వాడి పోరాటం రాష్ట్రంలో అంగన్వాడి పోరాటం విజయవంత కావాలని, అంగన్వాడి వర్కర్స్‌కి కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు కావాలని, వీరు చేసే న్యాయం మన డిమాండ్లు పరిష్కారాలపై ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి పూర్తి సంఘీభావం ఉంటుందని తెలియజేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం మాట్లాడుతూ గ్రామాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలకు బాలింతలకు చిన్న పిల్లలకు సంరక్షంగా చేస్తున్న అంగన్వాడి పల్లెలకు సేవా మరవలేనిది వారి సమస్యలు పరిష్కరించకపోకుండా నిర్లక్ష్య వైఖరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాళ్ల సమస్యలు పరిష్కారానికి వాళ్ళ సేవలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుకార్యదర్శి తంగిరాల మహేష్, సిహెచ్ రాంబాబు నగరు ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్డి హుస్సేన్ యూనియన్ నాయకులు కె.వి సుబ్బమ్మ, కే. ప్రశాంతి. హెమిమా, సిహెచ్ జ్యోతి, శ్రీదేవి, నిర్మల, పద్మ, సంధ్యారాణి, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాలినేని మౌనం వీడాలి

**మొదటి పేజీ తరువాయి**

వైకాపా అధిష్టానం పునరాలోచనలో పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

వైకాపా అధిష్టానం ఎవరి ప్రమేయం లేకుండా సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌గా మంత్రి నాగార్జునను నియమించడం ఆ పార్టీలోని నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వైకాపా నాయకులు సమావేశం ఏర్పాటు చేసి అధిష్టానం తీరును ఆక్షేపించారు. సంతనూతలపాడు రాజకీయంలో మూడు దశాబ్దాలుగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రమేయం ఉందని, ఆయన సూచన మేరకు ఈ నియోజకవర్గం నడుచుకుంటుందన్నారు. కానీ ప్రస్తుతం బాలినేని ప్రమేయం లేకుండా వెలువడిన నిర్ణయానికి తాము వ్యతిరేకమని, పార్టీకి కాదని బాలినేని సూచనతోనే ముందుకు వెళ్తామని అధిష్టానానికి షాక్ ఇచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి సంతనూతలపాడు రాజకీయం విషయంలో బాధ్యత తీసుకోవాలని, ఆయన సూచనల మేరకు ఈ నియోజకవర్గాన్ని నడిపించాలని స్థానిక వైకాపా నాయకులు కోరుతున్నారు. బాలినేని మౌనం వీడకపోతే సంతనూతలపాడులో నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని క్యాడర్ అంటుంది.

### రేసులో డాక్టర్ నరసింహారావు

వైకాపా అధిష్టానం నిర్ణయంతో సంతనూతలపాడులో పార్టీకి ఇబ్బందులు పరిస్థితులు నెలకొన్నాయని గ్రహించిన పార్టీ అధిష్టానం నష్టనివారణ చర్యలకు పూనుకునేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో ఇన్‌ఛార్జిగా కొత్త డాక్టర్ టి.నరసింహారావును సంతనూతలపాడు నుంచి బరిలో దించేందుకు సిద్ధమవుతోంది. ఒంగోలు ప్రాంతానికి చెందిన నరసింహారావు ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్నారు. ఇప్పటికే ఐప్యాక్ టీం నరసింహారావుకు అనుకూలంగా రిపోర్టు ఇవ్వడంతో పార్టీ అధిష్టానం సైతం మొగ్గు చూపుతుంది. జిల్లాకు చెందిన నేతల అండదండలు నరసింహారావుకు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తోంది.

అయితే ఈ మాజీ ఇరిగేషన్ అధికారి వీరరాజు, డాక్టర్ జీవన్‌లు కూడా పోటీపడినట్టు సమాచారం. సర్వేలన్నీ కూడా నరసింహారావు వైపే చూపుతున్నాయని నేతలు చెబుతున్నారు.

నాగులుప్పలపాడు వైసిపి కన్వీనర్ పి.శివన్నారాయణ, సంతనూతలపాడు వైసిపి కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ వినగంటి పిచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు బొల్లినేని కృష్ణయ్య, మద్దిపాడు వైసిపి మండల కన్వీనర్ మండవ. అప్పారావు, మద్దిపాడు ఎంపీపీ వి.కోటిరెడ్డి, వైసిపి నాయకులు టి.రంగారావు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బెజవాడ శ్రీరామమూర్తి, సంతనూతలపాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ, సంతనూతలపాడు ఎంపిపి బుడంగుంట విజయ, తదితరులు పాల్గొన్నారు.



# ఉడా చైర్‌పర్సన్‌గా సింగరాజు మీనాకుమారి కొనసాగింపు

## అభినందనలు తెలిపిన ఉద్యోగులు, పార్టీ శ్రేణులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సింగరాజు మీనా కుమారి ను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సింగరాజు మీనా కుమారిను కొనసాగిస్తూ ఉత్తర్వులు రావడంతో పలువురు అధికారులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీనాకుమారి మాట్లాడుతూ నాకు ఇచ్చిన చైర్మన్ పదవి కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే ముఖ్యంగా మాకు దైవ సమానులు ప్రకాశం జిల్లా లీడర్ మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డికి, యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెలాఖరిలోపు ఇంటింటికి కుళాయి నిర్మాణ పనుల పరిశీలన పూర్తి చేయాలి : కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయి నిర్మాణ పనులకు సంబంధించి వెరిఫికేషన్‌ను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులు పూర్తి అయిన చోట ఇంజినీరింగ్ అసిస్టెంట్, వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వెరిఫికేషన్ చేసి వాలంటరీ యాప్లో ఈ.కె.వై.సి. నమోదు చేయాలన్నారు. ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలకు 100 రోజుల పనిదినాలను కచ్చితంగా కల్పించాలన్నారు. ఈ పనులకు సంబంధించి కూలీలను సమీకరించాలని ఆయన చెప్పారు. ఉపాధి పనులలో హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను కచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్లో గుర్తించిన నగదును వెంటనే రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. చివరిదశలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది దుకాణదారులకు, వినియోగదారులకు, ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. అంగన్ వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నందున ఈ కేంద్రాల నిర్వహణకు అంతరాయం కలుగకుండా స్వయం సహాయక సంఘాల మహిళల సహకారం తీసుకుని పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ఆహారం అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో సంబంధి త శాఖలు సమన్వయం చేసుకుని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, హౌసింగ్ పి.డి. పేరయ్య, డ్వామా పి.డి. శ్రీనారెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, బి.సి. సంక్షేమ అధికారి అంజల, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహానికి ఫ్యాన్లు బహుకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ 2కి ఒక పెడల్‌స్టోల్ ఫ్యాన్, ఒక సీలింగ్ ఫ్యాన్ విశ్వ మానవ సంక్షేమ సంఘం వారు మంగళవారం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు మస్తాన్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో మెలగాలని, పట్టుదలతో కృషితో చదువు కావాలని చెప్పారు. ఉన్నతమైన విలువలతో పెరగాలని చెప్పారు. మీరుకూడా ఝాన్సి లక్ష్మి భాయ్, రాణి రుద్రమదేవి, ఇందిరా గాంధీ లాగా ధైర్య సాహసాలతో పెరగాలని చెప్పారు. ఎలక్ట్రిసిటి ఎస్ఇ సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరగాలని, ప్రతి ఒక్కరూ 21 రోజులు ఏదైనా అలవాటు పడితే అదే అలవాటు అవుతుందని చెప్పారు. ఏపీ స్టేట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు పద్మావతి మాట్లాడుతూ అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, అబ్బాయిలు చాలా మోసం చేస్తారని, వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కొంగర నరసింహం, పంచాయతీ రాజు ఎస్ఇ అప్పల రాజు, సిఎ రామ్‌ప్రసాద్, ఎన్ఆర్‌కెయం ప్రొప్రైటర్ రాధాకృష్ణ మూర్తి, డిస్ట్రిక్ట్ లైబ్రేరియన్ రిటైర్డ్ గురవ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీలత ఇతరులు చాలా మంది మాట్లాడారు.

# పొగాకు బ్యారన్ దగ్ధమైన రైతును పరామర్శించిన జంకె



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు మండలంలోని గొబ్బురు గ్రామంలో వెన్న పోలిరెడ్డి అనే రైతు పొగాకు బ్యారని దగ్ధంపై రైతుతో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో రైతులు పాల్గొన్నారు. సందర్భంగా రైతు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలని జంకె వెంకట రెడ్డిని కోరారు.

# డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోనే కొలలపూడి పంచాయతీలో మంగళవారం డ్వాక్రా సంఘ సభ్యులకు ఎంప్టీ నీలం ప్రకాష్ కుమార్, ఏవో ఏ.అంజలి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు, ఆహార పదార్థాలు తినటం వల్ల ఆరోగ్యంగా ఉంటారనీ గుర్తు చేశారు. పురుగు మందులతో పండించిన ఆహార పదార్థాల తినడం ద్వారా రోగాలకు గురవుతారని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే కూరగాయ మొక్కలు నాటుకోవాలని సూచించారు.

# నిబద్ధతతో సర్వే పూర్తి చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలో కొద్దిగా తన సర్వే పూర్తి చేయాలని జిల్లా సర్వేయర్ ఎం డి అల్తాఫ్ అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు ఆధ్వర్యంలో జరిగిన సర్వేయర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.75 గ్రామాల్లో సర్వే చేపడితే,ప్రస్తుతం12 గ్రామాలు పూర్తయ్యాయని,మిగిలిన గ్రామాల్లో కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తహసిల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు వినతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: లివర్ సమస్యతో బాధపడుతున్న మా కుమారుడు పెరవలి సాయితేజకు పి ఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించాలని బాపట్ల ఎం పి నందిగం సురేష్ ని ఉద్దండరాయునిపాలెం వారి స్వగృహం లో కర్లపాలెంకు చెందిన సాంబశివరావు వైసీపీ నాయకులతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎం పి సురేష్ పి ఎం ఫండ్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు సాంబశివరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మౌలా బేగ్ ,గూడవల్లి సాంబశివరావు,రెడ్డి నాయుడు ,కరిముల్లా పాల్గొన్నారు.

## పొలిపర్ల లో ముగింపు సభకు జనసేన శ్రేణులు తరలి రావాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ 20వ తేదీ బుధవారం విజయనగరం జిల్లా పోలిపర్ల లో జరిగే సభకు జననేత పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో జనసైనికులు యువగళం ముగింపు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలియజేశారు.మంగళవారం వేమూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా జరిగే భారీ బహిరంగ సభకు ఇరు పార్టీల నాయకులు హాజరవుతారని,యువగళం ముగింపు సభకు జననేత పవన్ కళ్యాణ్,టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు,కలిసి ఉమ్మడి వేదికగా హాజరవుతున్న దృష్ట్యా జన సైనికులు సభ కు తరలి రావాలని పిలుపునిచ్చారు.వేమూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, జనసైనికులు కూడా యువగళం సభకు రావాలని ఆహ్వానిచ్చినట్టు తెలియజేశారు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆహ్వానం మేరకు జన సైనికులు బహిరంగ సభకు తరలిరావాలని సోమరౌతు అనురాధ పిలుపునిచ్చారు.

## “కలుషిత నీటిని శుభ్రపర్చుట” అనే ప్రదర్శనకు ద్వితీయ బహుమతి



నగరం, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. మండలంలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మణికంఠ, శ్రీనివాసరావులు “కలుషిత నీటిని శుభ్రపర్చుట” అనే ప్రదర్శన నిర్వహించి ద్వితీయ బహుమతి పొందారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బదరీ నారాయణ, ఉపాధ్యాయులు పి. రాఘవయ్య, నెహ్రూ, భాస్కరరావు, సుదర్శన్, లక్ష్మణరావు, రాజ్యలక్ష్మి తదితరులు అభినందించారు.

## పప్పు శనగ, టమోటా పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు రూరల్ పొదలకుంటపల్లి, త్రిపురాపురం గ్రామాలలో వేసిన పప్పు శనగ, టమోటా పంటలు ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు దెబ్బ తినడం జరిగినది. ఈ పంటల గురించి రైతులని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ కార్యదర్శి ఎం.వి.రమణ పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈఓ -2 సీవీ రమణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనను తిలకించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు. 10వ తరగతి చదువుతున్న జి.శివ కౌశిక్ అనే విద్యార్థి ప్రదర్శించిన 'డ్రైవర్ యాంటీ స్లీప్ అలారం సిస్టం'కు ప్రథమ స్థానం దక్కగా, 9వ తరగతి విద్యార్థులు వై. ఆదికేశవ్, ఎల్ చరణ్ లు ప్రదర్శించిన 'పైథాగరస్ థియరొమ్' కు రెండవ స్థానం లభించింది. మండలంలోని గలిజెరుగుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి జీవీ అభిరామ్ 'యూరియా డిస్పెన్సర్'కు 3వ స్థానం, పూసలపాడు జడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థి ఎన్ యస్వంత్ 'బ్రైన్ యాక్సిడెంట్ ప్రివెన్షన్'కు 5వ స్థానం, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రదర్శించిన 'స్మార్ట్ ఫ్లవర్స్ పాంట్స్'కు 4వ స్థానం లభించింది. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శర్మ, ఎం.రామచంద్రారెడ్డి, సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శుష్క వాగ్దానాలకే పరిమితమా: కేసన శంకర్రావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ తమను గెలిపిస్తే అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేస్తామని శుష్క వాగ్దానాలకే రాజకీయ పార్టీలు పరిమితమవుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. బాపట్లలోని విశ్వశాంతి పాఠశాల సమీపంలోని కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం హాయంలో జరిగిన కులగణన లెక్కలు మరలా చేయకపోవటం దౌర్భాగ్యం అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికీ బీసీలకు రాజ్యాధికారం దక్కలేక పోవడం బాధాకరమన్నారు. ప్రతి పదేళ్లకు ఎస్సీ కులగణన చేస్తున్న ప్రభుత్వం జనాభా లో 52 శాతం ఉన్న బీసీ కులాలను లెక్కించడంలో తాత్సారం చేయడం శోచనీయమన్నారు. బీసీ కులగణన చేస్తే దమాషాలెక్కల ప్రకారం పాలక పార్టీలు తమకు సముచిత స్థానం ఇవ్వడానికి ఇష్టం లేక ఇలా మీనమేషాలు లెక్కిస్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు.బీసీలకు రాజ్యాధికారం రావడం ఏ ఒక్క పార్టీలకు ఇష్టం లేదనేది ఈ పార్టీల క్రియలను బట్టి తేటతెల్లమవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణనపై ప్రత్యేక దృష్టిసారించకపోతే భవిష్యత్తులో సరైన గుణపాఠం చెప్తామన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బీసీ కులగణన చేపట్టే ఆంశంపై స్పష్టమైన ప్రకటనను కేంద్ర ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ద్వారకా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, కార్యదర్శి యువజన కార్యదర్శి నర్రా సాంబు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైజ్ఞానిక ప్రదర్శ



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అందరిలో ఆసక్తిని కలిగిస్తూ శాస్త్ర సాంకేతిక అంశాలతో అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, జడ్పీటిసి కొత్తపల్లి జ్యోతి, పిఎంసీ చైర్మన్ మార్క్ ఆశీర్వాదంలు రిబ్బన్ కటింగ్ చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ప్రదర్శనలను తిలకించి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు.కంభం ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థి పి.యోగి యశ్వంత్ ప్రదర్శించిన చంద్రయాన్-3 ప్రథమ స్థానంలో నిలువగా, జడ్పీ గర్ల్స్ కంభం విద్యార్థిని కె.సుధేష్ణ రూపొందించిన రైల్వే ట్రాక్ సురక్షా వారధి 2వ స్థానంలో, జడ్.పి.హెచ్.ఎస్ రావిపాడు విద్యార్థిని వి.తులసి తయారుచేసిన ధరణిలో ధన్వంతరులు 3వ స్థానంలో నిలిచాయి. ఈ 3 ప్రదర్శనలు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని నిర్వాహ కులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక స్పృహను కలిగిస్తాయని, తద్వారా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయంటూ విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా అభివ ర్ణిస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు ఉపా ధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని పాఠశాలల్లో సైన్స్ ఉపాధ్యాయులు వీరనారాయణ, కేశవ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు: సింగరకొండ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల జిల్లా కేంద్రం లో అమరజీవి పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల కార్పొరేట్ వైద్యశాల కంటే అందంగా ఉంది కానీ వసతులు శూన్యం అన్నారు బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి తన్నీరు సింగరకొండ. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు ఉంది ఏరియా వైద్యశాల పరిస్థితి.వైద్యశాలకు వేసినటువంటి రంగులు అందమైన రూములు, మంచాలు, అందమైన లైట్స్ అధికారులకు చూపించి స్థానిక ఎమ్మెల్యే సారు వారు మైమరిచిపోతున్నారు. కానీ చిన్నపాటి జ్వరం వచ్చిన తలనొప్పి వచ్చిన గుంటూరు రిఫర్ చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేస్తూ రంగులు వేయటం ఉపయోగం లేని పరికరాలు కొనుగోలు చేయడం పరికరాలు ఉపయో గించడం కోసం సిబ్బందిని కేటాయించకపోవడం. ఇలా ఉంది మన జిల్లా కేంద్రంలోని ఏరియా వైద్యశాల దుస్థితి. ఇది ఇలా ఉంటే రోగులు ప్రవేశించే ద్వారం వద్ద డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వలన మలమూత్రాలు పొంగి దర్శనమిస్తున్నాయి. రోగులు సాయంత్రం ఆరు బయట బల్లలపై కూర్చుంటే ఆ మలమూత్రాల మీద వాలిన టువంటి దోమలు రోగులను చుట్టుముట్టి కొత్త రోగాల బారిన పడటం జరుగుతుంది. వైద్యశాలపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కాంట్రాక్టర్ జేబులు నింపుతూ, కాంట్రాక్టర్ ఇచ్చే పర్సంటేజ్ కి కక్కుర్తి పడి వైద్యశాలను కక్కిసు దొడ్డిగా తయారు చేశారు. వైద్యశాలకు తగినంత సిబ్బంది ని నియమించకపోవడం వలన ఈ దుస్థితి ఏర్పడిందని క్లాస్ ఫోర్ ఉద్యోగులను డిప్యూటేషన్ పై వేరే ప్రాంతం ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని ఈ ప్రభుత్వంలో డిప్యూటేషన్ ఉండవని చెబుతూనే ఇలాంటి చర్యలు తీసుకోవడంపై సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మాణం చేసి వైద్యశాల నందు తగినంత సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.

## 8వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె 8వ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా ఈరోజు గిద్దలూరు పట్టణం లోని అంగన్వాడీలు భిక్షటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ మాట్లాడుతూ 8 రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల ఎప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి మంగళవారం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన సమ్మె చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఏమున్నా విజయలక్ష్మి, రహమద్ది లక్ష్మీదేవి, దేవమ్మ, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి నూతనంగా సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆవుల వెంకటేశ్వర్లును మంగళవారం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం కమిటీ అధ్యక్షులు మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. సిఐని కలిసిన వారిలో సెక్రటరీ సిలార్, ట్రెజరర్ తాజ్, మౌలానా వింగ్ షబ్బీర్, షాదా, షకీల్, సత్తార్, తౌఫిక్ తదితరులు వున్నారు.

## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డేనని వేమూరు జడ్పిటిసి సభ్యురాలు గాజుల హేమలత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆరోగ్యశ్రీ పథకం గురించి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ రూ 25లక్షల వరకు పెంచి పేద వర్గాలకు వైద్యాన్ని చేరువ చేశారని తెలియజేశారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతో చేరువైందని,దానిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరింత ఖర్చు భరి యించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, తహసిల్దారు నాగరాజు,ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ,మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్,పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఆయా కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేయించుకునేందుకు ఆరోగ్యశ్రీ పథకానికి అధిక ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చూపుతున్నారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ఐదు లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీ నేడు 25 లక్షల రూపాయిలకు పెంచటం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరి మొబైల్‌లో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసికోవాలని, ఫలితంగా ఎక్కడైనా వైద్య సేవలు పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, వైద్యాధికారి రత్నకుమారి, ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్, వైద్య సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి నిరసనగా అంగన్వాడీలు వంటా వార్పు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచే విధానములో భాగంగా మంగళవారం టం గుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాలకు చెందిన 200 అంగన్వాడి కేంద్రాల నుండి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొని వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తల నాయకురాలు బెల్లం శేషమ్మ, క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించగా సిఐటియు నాయకులు రాము, మోజస్ పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్‌లు పరిష్కరించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల విద్యా వనరులు కేంద్రం వద్ద ఎస్.ఎస్.ఎ ఉద్యోగులు తమ డిమాండ్లు తీర్చాలని సమ్మె చేస్తుండగా ఏపీటీఎఫ్ నాయకులు వారికి మంగళవారం మద్దతు పలికారు. సమ్మెలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు, ఏపీటీఎఫ్ నాయకులు ప్లకార్డులు పట్టుకొని తమ కోరికలు తీర్చాలంటూ నినాదాలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుటీ అండ్ 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వెంటనే అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంటాక్ట్ పరిధిలోకి మార్చాలని, చైల్డ్ కేర్ సెలవులు అమలు చేయాలని, ఖచ్చితమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, తక్షణమే ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని నినాదాలు చేస్తూ సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి: ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నేటి విద్యార్థులు సృజనాత్మకంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్రవదన్ అన్నారు. మంగళవారం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ పాల్గొన్నారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన వైజ్ఞానిక అంచాలను ఎంఈఓ పరిశీలించారు. ఈ ప్రదర్శనలో వ్యక్తిగత అంసంలో వేయగా నిరోధకమును నుండి విద్యుత్ జరుగుమల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి కే.నితీష్ 9వ తరగతి, పిడుగు నిరోధిని అనే అంశంకు వి.నేజిమా మార్వెల్ 8వ తరగతి కేజీబీవీ బిట్రగుంట ఎంపికైనట్లు వారు తెలిపారు. బృంద అంశంలో హైడ్రో ఫోన్స్ ఫార్మింగ్‌కు పచ్చ ఉన్నత పాఠశాల నుంచి మురళి ఎం.రాజేష్ పదో తరగతి విద్యార్థులు, రక్త ప్రసరణ వ్యవస్థ అనే అంశంకు కామేపల్లి ఉన్నత పాఠశాల నుండి జి.వీరనారాయణ, జై.జగదీశ్వరి ఎంపికైనట్టు ఉపాధ్యాయ ప్రదర్శనలో కామేపల్లి ఉన్నత పాఠశాల నుంచి కే.ఆదాం జిల్లా స్థాయి ఎంపికైనట్టు ఆయన తెలిపారు.

## విద్యుత్ పొదుపు అభివృద్ధికి మలుపు



దర్శి, మేజర్‌న్యూస్: విద్యుత్ పొదుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని, రేపటి తరానికి వెలుగు అని డి.ఈ కరీం అన్నారు. దర్శిలో విద్యుత్ పొదుపు వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ ప్రస్తుతం జల విద్యుత్ శక్తి ఉత్పదన తగ్గటంతో థర్మల్ విద్యుత్‌ను ఎక్కువగా వాడుతున్నామని, దీని ఉత్పతకతకు ఖర్చు చాల ఎక్కువ అవుతుందని ప్రతి ఒక్కరు విద్యుత్ పొదుపు ను చేయాలని కోరారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రైతులు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని, పనిచేసే చోట నివాసం ఉంటామని, రైతులను, వినియోగదా రులను ప్రమాదల బారిన పడకుండా చర్యలు చెప్పడాతామణి, చేడు అలవా ట్లుకు దూరంగా ఉండి ఆదర్శంగా నిలు స్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్ర మం లో ఎడిఈ పిచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నా రు.

## ఆరోగ్యశ్రీ కార్డ్ల కరపత్రాలు పంపిణీపై సమీక్ష



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వార్డు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు, వాలంటీర్స్‌కు మంగళవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయా అవరణలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి 25లక్షల రూపాయల వరకు పెంపు కార్యక్రమం, ఆరోగ్యశ్రీ కార్డ్ల కరపత్రాల పంపిణీపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి సాయి కుమార్ హాజరై ప్రసంగిస్తూ ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యంగా అడుగులు భారత దేశంలో ఎక్కడ జరగని గతంలో ఏనాడు చూడని విదంగా ప్రతి పేద కుటుంబం వారికి సంజీవనిలా ఉపయోగపడే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు 25 లక్షల రూపాయల పరిమితి పెంపు అందిస్తూ ప్రజా ఆరోగ్య పరిరక్షణలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం వార్డు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రతి గడపకు చిరునవ్వుతో వెళ్లి నూతన ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు కరపత్రాలు పంపిణతోపాటు ప్రతి ఇంట్లో కనీసం ఒక్కరికి వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు డౌన్లోడ్ చేయించి నూతన వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులలో కుటుంబ యజమానితో ఫోటోతో కూడిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. దానిని లబ్ధిదారులు స్కాన్ చేయగానే కుటుంబ సభ్యుల ఆరోగ్యవివరాలు పొందే వైద్య సేవలు నిక్షిప్తమై ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణ, గిద్దలూరు పట్టణ ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ షరీఫ్, భార్గవ్ రెడ్డి, ఆరోగ్య మిత్ర తదితర పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె 8వ రోజు



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్ వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించక పోతే ఐసిడిఎస్ ఆఫీసు వద్దే నివాసం ఉంటామని అందుకోసమే మంగళవారం వంట-వార్పు చేస్తున్నామని సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. అంగన్‌వాడీ నాయకురాలు తిరపతమ్మ, అజిత అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అంగన్ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో సిఐటియు అండతో ఐక్యంగా సమ్మె భారీగా జరుగుతుందని, కూరగాయలు కోసి, పొయ్యిలు వెలిగిచ్చి, కూరలు, వంటలు, అన్నం వండుకుని అక్కడే తిని సాయంత్రం వరకు ఆట పాటలతో ఆందోళనలతో సమ్మె చేస్తున్నామని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు తలుపులు తీయడానికే సచివాలయ ఉద్యోగులు పరిమితం అయ్యారని, ఫ్రీ స్కూల్ పిల్లలకు, బాలింతలకు, గర్భినీలకు ఫీడింగ్ ఎక్కడా కేంద్రాలకు రావడం లేదని ఈ విషయనే జగన్మోహనరెడ్డి ప్రభుత్వం గహించి సమ్మెని విరమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయమణి, అనిత, విశ్వవాణి, వై.వెంకట రమణ, గర్నిపూడి నాగమణి, బాలమ్మ, సుజాత, ప్రశాంతి, లక్ష్మిదేవి, సిఐటియు, రైతు, ప్రజా నాట్యమండలి నాయకులు సందు వెంకటేశ్వరరావు, నారాయణ, రంగనాయకులు, ఉప్పు మోహన రావు పాల్గొన్నారు.

## వివాహిత బలవన్మరణం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వివాహిత బల వన్మరణానికి పాల్పడిన ఘటన మం డలంలోని తమ్మలూరులో చోటు చేసు కుంది. ఆ గ్రామానికి చెందిన కోటేశ్వర మ్మ (31) ఈ నెల 14న ఎలుకల మందు తిని అపాస్మరక స్థితిలోకి వెళ్ళింది. గమ నిం చిన ఆమె బంధువులు అద్దంకిలోని వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జి.జె.హెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ సోమ వారం అర్ధరాత్రి మృతి చెందింది. మృ తు రాలు సోదరి బాల కోటమ్మ ఫిర్యా దు మేరకు కేసు ఎ.ఎస్.ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యాశాఖ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్‌డౌన్ దీక్ష

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ కార్యాలయంలో పెన్డౌన్ దీక్ష చేస్తున్నటువంటి శిక్ష ఉద్యోగులు గత మూడు రోజుల నుంచి స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈనెల 16 తేదీ నుంచి 20వ తేదీ వరకు పెన్డౌన్ చేస్తున్నట్టు సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రమ దోపిడీ చేస్తున్నటువంటి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికైనా సరే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ చేయాలని సమాన పనికి సమాన వేదం చదివించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉద్యోగులకు అనే సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. వెంటనే పార్ట్ టైం విధానాన్ని రద్దు చేయాలన్నారు. వెంటనే పార్ట్ టైం దానిని రద్దు చేయాలన్నారు. పుట్టిన మెడికల్ లీవులను మంజూరు చేయాలన్నారు. ప్రతినెల మూడో తేదీన వేతనాలు చెల్లించాలని వార్షిక బడ్జెట్



ఒకేసారి విడుదల చేయాలని మూడవరోజుగా సమగ్ర శిక్షణలో పనిచేసినటువంటి మండల విద్యాశాఖ నుంచి పాల్గొన్నారు





# విద్యార్థుల్లో నైపుణ్యం పెంపుకు 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' దోహదం

## క్విస్‌లో 'సాఫ్ట్ వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే'లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికితీయడానికి 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ఒక మంచి వేదిక అని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో భాగంగా ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్ వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా రెండవ ఏడాది కూడా క్విస్ కళాశాల స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్వహించడం వల్ల ఈప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 27 బృందాలు ఈ సాఫ్ట్ వేర్ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నాయన్నారు. వీరు 36 గంటల పాటు నిర్విరామంగా తమకు ఇచ్చిన సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాలను సూచిస్తారన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు తమ ప్రతిభను చాటిచెప్పే అవకాశం లభిస్తుందన్నారు. ఇస్రో డిప్యూటి డైరక్టర్ పి.సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. స్మార్ట్ ఇండియా, డిజిటల్ ఇండియా అన్నవి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలకు ప్రతి రూపం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపుతాయన్నారు. అంతేకాక, విద్యార్థులు ఇతర ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందన్నారు. దేశంలోని 27 నోడల్ కేంద్రాలలో ఒకటిగా క్విస్ కళాశాల ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

# పడిపూజలో పాల్గొన్న పొదిలి గురుస్వాములు

పొదిలి,మేజర్‌న్యూస్ : ఒంగోలులో మాజీ మంత్రి సిద్దా రాఘవరావు తన స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఏర్పాటు చేశారు. ఈపడి పూజల్లో



పొదిలి గురుస్వాములు పాల్గొన్నారు. కొనకనమిట్ల ఎంపిపి ఎం.మురళి, శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, అప్పల శంకర్‌స్వామి, పూజారులు మురళి, వాసు, చినమనగుండం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథులుగా హాజరైన వైవి సుబ్బారెడ్డి, ఎంపీ నందిగం సురేష్

అద్దంకి, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమి రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సింగరకొండ రహదారిలోని కూకట్ల కన్వెన్షన్ నందు జరిగిన ఈ వేడుకలకు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ మేలు కోరుకునే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాలన సాగిస్తున్నారని అన్నారు. అందరి మంచి కోరుకునే జగన్మోహన్ రెడ్డి తిరిగి మరలా ముఖ్యమంత్రి కావాలని అద్దంకి నియోజకవర్గంలో హనిమిరెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో మంగళవారం మండల సమాఖ్య ఎక్స్పోజర్ విజిట్ జరిగింది. ఇందులో భాగంగా మండల సమాఖ్య ఆఫీస్ బేరర్స్ అయినటువంటి ఐదుగురు సభ్యులలోని ఆదెమ్మ, మహాలక్ష్మి, సౌజన్య, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గోవన ఆదయ్యవరి పొలం, మామిడి తోటను, ఏటీఎం మోడల్‌లో వేసిన కూరగాయల ఫీల్డ్‌ను వీళ్లకు చూపించడం జరిగింది. ఇందులో భాగంగా వేటపాలెం మండల వ్యవసాయధికారి ఐ.కాశీ విశ్వనాథ్ చీరాల సబ్ డివిజన్ ఎన్ఎఫ్ఏ నాచురల్ ఫార్మింగ్ అసిస్టెంట్ వరదానం మాస్టర్ ట్రైనర్ భారతి, వేటపాలెం అక్కయ్యపాలెం యూనిట్ల ఇన్చార్జులు, అందరూ ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.



# 23న తిరుమలనాథస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేది శనివారం మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలోని తిరుమలకొండపై వెలసిన అతిపురాతన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత



తిరుమలనాథస్వామి దేవస్థానంలో ఉత్తరద్వార దర్శనం ఏర్పాటుచేసి వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేత తిరుమల నాథస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి విశేషపూజలు నిర్వహించి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటుచేసి అనంతరం స్వామివారికి మహా నైవేద్యం సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవస్థానం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని ఉత్తరద్వార దర్శనంలో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.

# వైభవంగా పోలేరమ్మ పొంగళ్లు

## ముఖ్య అతిధిగా కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్థానిక పోలేరమ్మ అమ్మవారికి సన్నిధిలో భక్తులు మంగళవారం పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి హాజరై అమ్మవారికి



ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించగా అర్చక స్వాములు గోత్ర నామలతో పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దామర్ల శ్రీకృష్ణ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో కరణం బలరాంతో పాటు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసీ ఆకురాతి పద్మిని, దేవరపల్లి బాబురావు, పర్వతనేని శ్రీనివాస రావు, పులిపాటి బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

## యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మానవాళి కుటుంబాలలో శాంతి సమాధానాలతో నింపిన క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితాలలో అనుసరణీయమని అన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బొగ్గరపు వారి



గ్రౌండ్లో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు క్రిస్మస్ కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తును ఆరాధించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ దేవుని ఘనతను హెచ్చించి మనలను తగ్గించుకున్నప్పుడే పాపికి ప్రార్థన ప్రాణం పోస్తుందని, విశ్వాసికి ప్రార్థన ఊపిరినిస్తుందని వివరించారు. అందుకు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితాలకు అనుసరణీయమన్నారు. మరో ముఖ్య అతిథి దైవజనుడు టి.ఎబిలైజర్ శాస్త్రి మాట్లాడుతూ మానవుల పాప శృంఖాలను తెంచడానికి అవతరించిన దైవ తనయుడు ఏసుక్రీస్తుని, యేసు అంటే రక్షకుడని, సర్వమానవాళిని రక్షించువాడు ఆయనేనని ప్రబోధించారు. ఈ గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలలో క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు డిపి యేసయ్యా, డైరెక్టర్ చిలకా ఇశ్రాయేలు, మాజీ ఎంపీపీ వేదాంత ప్రభాకర్, అధ్యక్షుడు తంగిరాల యాకోబు, బొప్పూరి ప్రభుదాసు, దర్శనం యోహాన్, యోబు, గౌతం ఎల్లయ్య, డి.సుధీర్ బాబు, శాంత వర్ధన్, ఊదర డేవిడ్, ఏసురత్నం, తెదేపా నాయకులు ఏర్వ మల్లికార్జున్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, రావికింది సుబ్బరత్నం, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, దొడ్డ శేషాద్రి, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, డేస్ నాగేంద్రబాబు, పలువురు నాయకులు, క్రైస్తవులు విశ్వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



# సెమీక్రిస్మస్ వేడుకలో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: క్రిస్మస్ నెలలో భాగంగా మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలో శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక జయంతిపేట సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకకు కరణం బలరాం హాజరై దైవ సేవకులందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, గొట్టిపాటి ఎబినేజర్, గుంటూరు ప్రభాకర్‌రావు, మల్లెల లలితా రాజశేఖర్, కలవకూరి యానాదిరావు, సల్లూరి అనిల్, చిలుకోటి శ్రీనివాసరావు, మున్సిపల్ డీఈ పి యేసయ్య, ఏఈలు కట్టా రవి తదితరలు పాల్గొన్నారు.



## టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో కర్లపాలెం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ , వైసీపీ నాయకులు పటాన్ అహ్మద్ భాషా చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరణంగా ఆహ్వానించారు.రానున్న కొద్ది రోజుల్లోనే భారీ సంఖ్యలో పఠాన్ అహ్మద్ భాషా తో పాటు వంద మందికి పైగా మైనారిటీ సోదరులు టీడీపీ కండువా కప్పుకోనున్నారు అని నరేంద్ర వర్మ తెలిపారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనిగెలిపించండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిజాంపట్నం ఏడుకొండలు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరగ సుబ్బారావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీలు పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల అభిమానాన్ని సూరగోన్నారని,తిరిగి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.బూరగ సుబ్బారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత వైయస్దేనన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన వైయస్ చిరస్మరణ నీయులన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి, భట్టిప్రోలు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గౌస్ బేగ్,అమృతలూరు మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి అంబేద్కర్,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు తాడిపర్తి ప్రసాద్, పెదపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి



చుండూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్లు,హెల్పర్స్ యూనియన్, సిఐటియుసంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్న నిరవధిక సమ్మెలో భాగంగా, చుండూరు గ్రామంలో మంగళవారం జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సంధ్భంగా ఇకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని మడం తిప్పారని విమర్శించారు, అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలు అవలంబిస్తుందన్నారు,ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి,గుడేటి యల్లారెడ్డి, తమ్మా శివారెడ్డి,కుర్రి వెంకటరెడ్డి,కుర్రి శ్రీనివాసరావు,దేవరపల్లి అనిల్ కుమార్, శివరామమూర్తి, హనుమంతరావు,బొడియ్య,శివ బ్రహ్మరెడ్డి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





బాపట్ల,మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు ప్రేమ, దయ, గుణాలు ప్రజలం దరికీ జీవితాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు- హైటీ కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశం మంది రంలో జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా క్రిస్మస్ కేకును కట్ చేశారు. పాస్టర్లు జిల్లా కలెక్టర్ కు కేకు తినిపించగా, తదుపరి పాస్టర్లకు జిల్లా కలెక్టర్ కేకను తినిపిం చారు.ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల మునగడ, జీవన శైలిని మార్చేశాయని చెప్పారు. ప్రజల కొరకు ఆయన ప్రాణత్యాగం చేశారని, ప్రపంచ దేశాలన్నీ ఆయ నను అనుకరిస్తున్నాయన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మాన వుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోడ్పాటు నందించాలన్నారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో ని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా ఏసుక్రీస్తు నిలిచారని బాపట్ల ఆర్డిఓ జిరవీందర్ చెప్పారు. ఆయన బోధనలు అనుసర ణీయ మన్నారు. ఆయన మార్గంలో క్రైస్తవ సంస్థలు ఎన్నో వెలిసాయ న్నారు. ఉచితంగా విద్యా, వైద్య, సామాజిక సేవలు అందిస్తు న్నాయ ని వివరిం చారు. కుల, వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా జరుపుకుంటాయని ఆయన తెలిపారు. అందరిలో శాంతి సమాధానం నెల కొల్పేందుకు ఏసుక్రీస్తు భూమిపై అవతరించారని పాస్టర్ థామస్ అన్నారు. తదుపరి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రోషన్ జమీర్ బాషా, కలెక్టరేట్ ఏవో కె.గోపి కృష్ణ, చీరాల పాస్టర్ల సంఘ ము అధ్యక్షులు రాజేష్, ఎం.జాన్, నాగలి లా, పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కందుల





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మార్కాపురం పట్టణంలో జవహర్ నగర్‌లో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నివాసం వద్ద మంగళవారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, పోల్ స్ట్రాటజిస్ట్ అశోక్ పాల్గొని బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ఏ రకంగా కష్టపడి అత్యధిక ఓట్లు సాధించవచ్చు, పోల్ మేనేజ్మెంట్ ఏ రకంగా మేనేజ్ చేయాలో ప్రతి కార్యకర్తకు అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డ్ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం పట్టణంలో 11వ వార్డ్‌కు చెందిన యువత ఫిరోజ్, నాయుడు ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సమక్షంలో 65 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అవినాష్ సింగ్, షరీఫ్, నిజాం, మధు, గణేష్ సింగ్, అబ్దుల్, రియాజ్, సిద్ధిక్, ముత్తు,రాజేష్ నాయుడు, శ్రీను రెడ్డి,శివ యాదవ్,పవన్, గణేష్,అశోక్, వెంకటేశ్వర్లు యాదవ్, సోహైల్, రాజేష్, అల్తాఫ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, రంగస్వామి, రాజశేఖర్ యాదవ్, జాన్ నాగేంద్ర, ప్రసన్న, మోజస్, వెంకటయ్య, శ్రీరాం సురేష్, ప్రసాద్, నజీర్, చరణ్, జానీ, నిశాంత్, ఐసాక్, సాయికుమార్, తుంపాటి శ్రీను, యవనాథ్, డాక్టర్ సాయి, శ్రీనివాసులు(ఆర్మీ ), ఆకాష్, జగదీష్, సుబ్బు, దుగ్గి శివారెడ్డి, శివప్రసాద్, నాయక్, మణికంఠ, నవీద్, బాషా, గణేష్ నాయుడు, మనోజ్, అబ్దుల్ సుకుర్, వంశీ నాయక్, లోకేష్ నాయుడు, నందు నాయక్, మహేష్ నాయక్, అల్లూరయ్య తదితర 65 మంది యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మరియు యువకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, నారాయణ రెడ్డి అన్నతోనే భవిష్యత్తులో మార్కాపురం నియోజక వర్గంలో యువతకు ఉపాధి లభిస్తుందని అందువల్లే తెలుగుదేశం పార్టీలో చేరామని వచ్చే ఎన్నికల్లో యువత ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారాయణరెడ్డి అన్నను గెలిపించాలని కోరారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరంలో శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి ప్రక్కన కొత్తగా నిర్మించిన మల్లికార్జున స్వామి వారి ఆలయంకు రామభద్రపురం గ్రామ వాస్తవ్యులు బాపిరెడ్డి బాల చెన్నారెడ్డి కుమారుడు చిన్న నాగిరెడ్డి వారి ధర్మపత్ని వెంకట లక్ష్మమ్మ రామ భద్ర పురం గ్రామ సర్పంచ్ స్వామివారి ధూప దీప నైవేద్యం కొరకు లక్ష రూపాయల విరాళంను నగదు రూపంలో ఆలయ ధర్మకర్త సన్నెబోయిన వీరాంజనేయులుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వై.కొండా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె బాట



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖాధికార్యాలయ సిబ్బంది తమకు జరిగిన అన్యా యాన్ని వివరించి బుధవారం నుంచి సమ్మెబాట పడుతున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో కలిసినప్పుడు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని మాట ఇచ్చారని మీది శాఖ కాదు ప్రాజెక్ట్ అని మమ్మల్ని వేరు చేశారని,కనీసం ఉద్యోగ భద్రత కూడా కల్పిం చటం లేదన్నారు. ఎం.టి.ఎస్ అమలు చేస్తామని జీవో ఇచ్చారు.అవి కాగితాలకే పరిమిత మయ్యా యి తప్పితే ఎటువంటి అమలుకు నోచుకోలేదని, ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు-నేడు,అమ్మఒడి, డిజిటల్ టెక్నాలజీ, ట్యాబ్‌లు తదితర పని భారం మోపడం తప్పితే శ్రమకు తగ్గ ఫలితం లేదని, రెగ్యులర్ చేయకపోయినా, జీతం పెంచటం మానేసి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష సిబ్బందికి కేటాయించిన నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించి జీతాల ను నాలుగు నెలలకోసారి, ఒక నెల జీతం వేస్తున్నారని, 5 ఏళ్ల నుంచి ప్రభుత్వము ఒక్క రూపాయి జీతం పెంచలేదని, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పోతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయ సంఘాలు వీరికి మద్దతును తెలిపారు.

## యుటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభతరంగా అర్థం కావడానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రచురించిన మోడల్ టెస్ట్ పేపర్స్ ను మంగళవారం విద్యార్థులకు అందజేశారు.



ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోడల్ టెస్ట్ పేపర్స్ చదవడం వలన ప్రశ్నలను సులభతరంగా అర్థం చేసుకుని మంచి మార్కులు సాధించి మంచి ఫలితాలు పొందవచ్చని అదేవిధంగా మోడల్ టెస్ట్ పేపర్స్ ప్రచురణకు సహకరించిన పూర్వ విద్యార్థులు దాతలకు యుటీఎఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నల్లమడుగుల, శీలంవారిపల్లె, అంబవరం, సి.నాగులవరం, పెదరాజుపాలెం, డిజిపేట, అరివేముల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు టెస్ట్ పేపర్స్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యుటీఎఫ్ నాయకులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల వంటావార్పు

### - ఎనిమిదో రోజుకు అంగన్వాడీల సమ్మె

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఎనిమిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.



ఈ సమ్మెకు మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహిం చారు. సమ్మెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం

### - ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన వేమూరి రామయ్య



పీసీపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకో ప్రభుత్వాన్ని రానున్న ఎనికల్లో ఇంటికి సాగనంపేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోమటిగుంట్ల వీరయ్య పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం మండలంలోని ఇర్లపాడు లో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమూరి రామయ్య మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అధోగదతి పాలైందని గ్రామాల్లో అభివృద్ధి ఆగిపోయింది అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైకాపా ప్రభుత్వ హయంలో గ్రామాలలో అభివృద్ధి శూన్యం అన్నారు. నియోజవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి ఎమ్మెల్యేగా రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబునాయుడును మరో సారి ముఖ్యమంత్రి గా చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి ఆలూరు ఆదిరెడ్డి, యూనిటీ ఇన్చార్జి ముప్పవరపు మాచర్ల, మూలె సత్తిరెడ్డి, మాదాసు చిన్న బ్రహ్మయ్య, బద్దిపూడి ఎబినేజర్, పాలూరి మహేంద్ర, వీరపనేని నాని బాబు, అత్యాల రమేష్ బాబు, అద్దంకి వేలంగిని, అత్యాల మోషే, గుంటూరు అచ్చయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లంచావతారమెత్తిన తూనికల కొలతల శాఖ అధికారులు

### - మామూలు ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తా - వ్యాపారస్తులను జలగలా పీక్కుతింటున్న సీఐ రియాజ్





తర్లుపాడు, మేజర్‌న్యూస్: వ్యాపారస్తులను మార్కాపురం తూనికల కొలతల శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రియాజ్ జలగలా పీక్కు తింటున్నాడు. వ్యాపారస్తులను భయాందోళనకు గురిచేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నాడు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై, మా విధులకే ఆటంకం కలిగిస్తావా అంటూ, మీపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామంటూ బెదిరిస్తున్నాడు. తర్లుపాడు మండలంలో గత రెండు రోజుల నుంచి వ్యాపారస్తులను భయాందోళన గురిచేస్తూ మామూలు ఇవ్వకపోతే కేసు నమోదు చేస్తానంటూ తిరుగుతున్నాడు. వ్యాపారస్తులు ఈయన ఆగడాలు తట్టుకోలేక, ఒక్కొక్క షాపు నుంచి 5000 రూపాయల నగదును వ్యాపారుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వసూలు చేసి మొత్తం లక్ష రూపాయల వరకు మంగళవారం తనిఖీలకు వచ్చిన సీఐ రియాజ్, సిబ్బందికి, తన షాపులో కూర్చోబెట్టి మరి అందజేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.దీంతో వ్యాపారస్తులను స్వేచ్ఛగా నీ ఇష్ట ప్రకారం అమ్ముకోండి అంటూ ఆదేశాలిచ్చారు. దీంతో తర్లుపాడులో కిరాణా షాపులన్నీ తెరిచి ఉండగానే, బస్టాండ్ సెంటర్లో ఒక చిన్నపాటి కూల్ డ్రింక్ షాపులోకి వెళ్లి నువ్వు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు కూల్ డ్రింక్స్‌ను అమ్ముతున్నావంటూ బెదిరించాడు. షాప్ యజమాని ఎదురు తిరిగి,నేను ఎమ్మార్పీకే విక్రయిస్తున్నాను. మీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలంటూ నిలదీశాడు. దీంతో ఆ ప్రాంతమంతా ప్రజలు గుమిగూడడంతో విధి లేని పరిస్థితుల్లో, మజా బాటిల్ పై పది రూపాయలు ఎక్కువ అమ్ముతున్నామంటూ 20వేల రూపాయలు డిమాండ్ చేశాడు. షాప్ యజమాని ససేమిరా అనడంతో ఒక నోటీస్ అందజేసి వెని తిరిగాడు. గతంలో కూడా ఒంగోలుకు చెందిన తూనికల కొలతలు శాఖ అధికారులు, రాజస్థాన్ ప్రాంతానికి చెందిన ఠాగూర్ అనే వ్యక్తి స్వీట్ దుకాణం వద్దకు వెళ్లి 10000 లంచం తీసుకోవడంతో, ఆ స్వీట్ దుకాణ యజమాని బోరున విలపించాడు. దీంతో స్థానికులు ఒంగోల్ తూనికల కొలతల శాఖ అధికారులకు దేహ శుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. దీంతో ఉన్నతాధికారులు లంచం తీసుకున్న అధికారులను సస్పెండ్ చేశారు.ప్రజలకు నాణ్యమైన సరుకులు, ఖచ్చితమైన తూకాలను, ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా, చర్యలు చేపట్టవలసిన అధికారులే, ఇలా లంచావతారం ఎత్తడంతో, వ్యాపారులు ప్రజలకు కల్తీ సరుకులు యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, మార్కాపురం తూనికల కొలతల శాఖ అధికారులపై, సమగ్ర విచారణ జరిపి,సరియగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## దర్శి నియోజకవర్గంలో 2,22,927 మంది ఓటర్లు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో 2,22,927ఓట్లు ఉన్నాయని నియోజకవర్గం ఈఆర్ఓ యం.వి. ఎస్.లోకేశ్వరరావు తెలిపారు.



అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ఈ.ఆర్.ఓ. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 222927ఓటర్లు లు ఉన్నారని, అందులో పురుషులు 1,12,470, మహిళలు 1,10447మంది, ఇతరులు 10మంది ఉన్నట్లు తెలిపారు. తమ ఓటుకు 2,15,358మంది ఆధార్ అనుసంధానం చేసుకున్నారని,7569 అనుసంధానం చేసుకోవల్సివుందన్నారు. తీసివేతలు, తొలగింపులు, చేర్పులు, సవరణలు, మార్పులు కు సంబంధించి 32,615 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వాడవాడల అంబేద్కర్ ఇండియా మిషన్ ఏఐఎం విస్తృత సభ్యత్వం నమోదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు రైలుపేట, సంతపేట, అన్నవరపాడులలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఏఐఎం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు యాభై మందికి సభ్యత్వం ఇచ్చారు. జరిగినదని అంబేద్కర్ ఇండియా మిషన్, వ్యవస్థాపకులు పి.వి సునీల్ కుమార్ డి.జి.పి నాయకత్వంలో మనవాడ మనపంచాయతీ మనపాలన దిశగా దళితుజాతి ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తూ అంబేద్కర్ కలలుకన్న దళితులు రాజ్యాధికారం సాధన వైపు పయనించే క్రమంలో ఈ సభ్యత్వం నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు కరవది అనిల్, ఒంగోలు టౌన్ ప్రెసిడెంట్ కె. ప్రసన్న కుమార్, తదితరులు ఉన్నారు.

## ముగ్గురు పేకాటరాయుళ్లు అరెస్ట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులో మంగళవారం రాత్రి పేకాట శిబిరం పై ఎస్సై ఖాదర్ బాషా ఆధ్వర్యంలోని పోలీసులు దాడి చేసి ముగ్గురు పేకాట రాయళ్లను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన పేకాట రాయడం నుండి రూ.1390ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన పేకాటరాయుళ్లను నేడు ఒంగోలు కోర్టుకు హాజరపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.



## పేదల గృహాల నిర్మాణానికి సిమెంటు అందించాలి

### - డిఈతో బిజెపి నాయకులు కృష్ణారావు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్దనాగులవరం రోడ్డులో గల కేంద్ర ప్రభుత్వం పేదల కోసం గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న సిమెంటును డిమాండుకు తగ్గట్టుగా ప్రభుత్వ అధికారులు సిమెంటు ఇవ్వటం లేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై హౌసింగ్ డిఈ పవన్ కుమార్‌తో బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు మాట్లాడటం జరిగింది. బిజెపి బృందంతో డిఈఈ ప్రస్తుతం కొంచెం జాప్యం జరిగిందని ముమ్ముందు జరగకుండా సకాలంలో సిమెంట్ అందిస్తామని తెలియజేశారు. ఇప్పటివరకు స్టాక్ ఉన్న సిమెంట్‌ను లబ్ధిదారులకు ఇప్పించడం జరిగింది.



## ఘనంగా పులి శాంతి జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అభి మానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరి కొకరు తినిపించుకుని పలు వురికి పంచి పెట్టారు. అనం తరం పలువురు మాట్లాడుతూ పులిశాంతి ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలని ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బి.తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎ.శేఖర్, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, పులి శేఖర్, సంగిశెట్టి వాసు, ఎ.లక్ష్మయ్య, యస్.మధు, అబ్దుల్, సుబ్బు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై విజ్ఞాన యాత్ర

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించడం ద్వారా పురుగు మందుల అవశేషాలు లేని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందవచ్చునని మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ శేషు అన్నారు మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సంఘ ప్రకృతి వ్యవసాయ వారిచే సంతమాగులూరు మండల ప్రకృతి వ్యవసాయ సభ్యులకు ఏల్చూరు గ్రామం నందు విజ్ఞాన యాత్ర నిర్వహించారు ఈ విజ్ఞాన యాత్రలో గ్రామానికి చెందిన మహాలక్ష్మి 20 సెంట్లు స్థలంలో 20 రకాల కూరగా



యలు పండించే విధానాన్ని సభ్యులకు తెలియజేశారు ఈ విధానం ద్వారా సంవత్సరానికి 1,50,000 ఆదాయం పొందవచ్చునని తెలిపారు ఒకటిన్నర ఎకరంలో షేక్ నాగురువలి పండిస్తున్న వరి పంటను సభ్యులు పరిశీలించారు ఎకరాకు కేవలం 15 వేల రూపాయల ఖర్చుతో పంటను పండించే విధానాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎం పి మోహన్ మండల సమాఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన జనసైనికులు గరికపాటి వెంకట్

కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని జన సైనికులు గరికపాటి వెంకట్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్ మాట్లాడుతూ తను దర్శి నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి తన వంతుగా పార్టీ తరు పున నియోజకవర్గంలోని పాస్టర్లలందరికీ బట్టలు పంపిణీ చేసి సెమీ క్రిస్మస్ సెల బ్రేషన్ చేయాలని ఆలో చనలో ఉన్నట్లు తెలిపారు. అంతేగాక జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడుచుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లానని ఆయనతో మర్యాదపూర్వకంగా



చర్చించారు. జనసేన సైనికులు గరికపాటి వెంకట్ నేను సైతం దర్శి ప్రాంత ప్రజలకు దగ్గరగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ తరఫున నిత్యం ప్రయత్నిస్తానని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సూచనల మేరకు సిద్ధాంతాల మేరకు నడుచుకొని బడుగు బలహీన ప్రజలను ఆదుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి తన వంతు ప్రయత్నం చేస్తానని, దర్శి నియోజకవర్గంలో ప్రజలు వలసలు అనే పదాన్ని మరిచి వలస అనే పదం ప్రజల నుంచి రాకుండా మరిచిపోయే విధంగా చేస్తానని అభివృద్ధిని చూపిస్తానని ఐదు మండలాల్లో ఉన్న వనరులను ఉపయోగించుకొని అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా వ్యవసాయ వ్యవసాయేత్ర పరిశ్రమలలో ఉపాధి కలిపిస్తానని తెలిపారు.

## 8వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన దీక్షలు

అద్దంకి, మేజర్‌న్యూస్ : తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరసన దీక్షలు 8వ రోజుకు చేరాయి. స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద జరుగుతున్న ఈ దీక్షలలో మంగళవారం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రతిపక్ష నాయకుడిగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు.



తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు అంగన్వాడీల జీతాన్ని 26 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేయాలని, గ్రాట్యుటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గా 5 లక్షల రూపాయలు అందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, హెల్పర్ల వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని గణేష్‌పల్లి, పులుకుంట్ల గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర స్వయంగా ఇంటింటికి వెళ్లి గత నాలుగున్నర సంవత్సరాల



మొత్తం కులం ప్రాంతం అనే వాటికి అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బుర్ర మండల స్థాయి సచివాల అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గణేష్‌పల్లి గొల్కొండ గ్రామాల్లో పండుగల సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్ర నాయకులకు స్థానిక ప్రజలు పూలు ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది,

కాలంలో ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు ఖర్చు చేసిన నిధులు గురించి వివరించారు. అదేవిధంగా సచివాల సిబ్బంది పనితీరు వాలంటరీ లబ్ధిదారులు ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా కొందరు స్థానికులు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లగా వెంటనే పిలిపించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా మీ ప్రాంతంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు గృహాలు మంజూరయ్యాయ, నిర్మించుకుంటున్నారా బిల్లులు వచ్చాయా అని ఆరా తీశారు. కొందరు స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నామని దళిత కట్టిన ఇప్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా దరఖాస్తుల స్థలం మంజూరు చేస్తారని దరఖాస్తులకు భరోసా ఇచ్చారు పార్టీ వాలంటీర్లు పార్టీ నాయకులు ఒకసారిగా గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారుల ఆదేశించారు సమస్యల పరిష్కారంతో ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుకుమార్, సర్పంచ్ గోన సుదర్శనం, ఎంపిటిసి గిద్ద తిరుపతమ్మ, వైసీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు నాని బ్రహ్మయ్య, జేమ్స్, రవీందర్ రెడ్డి, ఈశ్వరయ్య, చాగంటి బ్రహ్మారెడ్డి, బొబ్బ వెంకటరెడ్డి, వెంకట్రామయ్య, ఎలుక నారాయణ, పలువురు పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

## ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్‌వాడీలు భిక్షాటన

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఎన్నికల ముందు అంగన్వాడీలకు పాదయాత్రలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు పరచాలని మాత్రమే అడుగుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్






ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మె కార్యక్రమం మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో బేస్తవారిపేట ఐసీడీ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి రవీంద్రనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కన్నా రూ.1000లు అదనంగా ఇస్తామన్న మాటను జగన్ మోహనరెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అవుట్సోర్సింగ్ విభాగంలో పని చేసే ప్రతి ఒక్కరికి రూ. 26 వేలు ఉండాలన్న సుప్రీమ్ కోర్టు ఆదేశాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఐసీడీఎస్‌కు బడ్జెట్ కేటాయింపులో తగ్గించుకుంటూ వస్తూ, పని భారం మాత్రం పెంచుతుందన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. సమ్మెను నిర్వీర్యం చేయడానికి అధికారులు ఇచ్చే మెమోలకు అంగన్వాడీలు భయపడకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అనంతరం అంగన్వాడీలు పట్టణంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఎండీ ఇబ్రహీం, గౌరవాధ్యక్షులు షేక్ అన్వర్ బాషా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన, కంభం కన్వీనర్ షేక్ అన్వర్, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి దోమల రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, శ్రీదేవి, అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# వంటావార్పుతో అంగన్వాడీలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్స్ మీద వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు మంగళవారం ఎనిమిదవ రోజు వంట వార్పు చేపట్టారు. ఈ వంటావార్పు కార్యక్రమంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి హాజరై మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవలు గుర్తించి 8సార్లు ప్రపంచ అవార్డు భారతదేశ ప్రభుత్వాలు తీసుకున్నారని కాని వర్కర్స్ హెల్పర్స్ సేవల మాత్రం చాలీచాలని వేతనాలతో మిగిలిపోయాయని నేటికీ వారి కుటుంబ పోషణ జీవనోపాధి మెరుగుపడలేదని వారన్నారు. కేంద్ర ప్రభుతము జరిగిపోయిన కాలంలో 90 శాతం నిధులు కేంద్రము, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంటే దానిని ఇప్పుడు బిజెపి అధికారం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు వచ్చే దానికి ప్రణాళిక సిద్ధం చేసుకోగా, ఆ వాటా ప్రకారమైన అంగన్వాడి సేవలను గుర్తించలేదని బడ్జెట్లో కోతలు కోస్తున్నారని, ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నారని వారన్నారు. అంగన్వాడి సేవలను గుర్తించడంలో ప్రభుత్వాలు ఎన్నో అవార్డ్స్ తీసుకున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అంగన్వాడీ సేవలను గుర్తించినందుకు అంగనవాడి వర్కర్లు హెల్పర్ల దగ్గరికి వచ్చిఏ రాజకీయ పార్టీ మనుషులు అయినా మీ సమస్యలు ఏంటమ్మా అనిఅడిగిన వారు లేరని వారి సమస్యల మీద సమ్మెలు, రాస్తారోకోలు, ధర్నాలుచేసి వినతి పత్రాలు ఇచ్చినా అంగన్వాడీలను చిన్నచూపు చూస్తున్నారని సమ్మె జరుగుతున్న కాలంలో వారి సమస్యలు గుర్తుకు వస్తున్నాయని వారన్నారు. అనంతరం రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ ఎస్కే గౌస్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నపాటి వేతనాలతో నడుస్తున్న అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూసి ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వారిని చిన్నచూపుగా కొంతమంది వ్యక్తులు వారి మనోభావాలు మీద దెబ్బ కొట్టే విధంగా మాట్లాడుతున్నారని ఇలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని, ఇలా మాట్లాడుతుంటే మానవ హక్కుల సంఘం చూస్తూఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐ టుయు నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ రఫియా, సోము వెంకటశ్రీ లక్ష్మి, గొర్రె ముచ్చు సలోమి, రెడ్డం తిరుపతమ్మ, అనురాధ, సుధారాణి, ఆదిలక్ష్మి, నాగేంద్రమ్మ, దమ్ము పద్మావతి, రాయల రమాదేవి, శారద, ఝాన్సీ రాణి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నిందితులను పట్టుకుంటాం

- పాపయ్యపట్టపుపాలెం వద్ద మహిళా మృతదేహం కలకలం
- నేర స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మలిక గర్గ్
- కేసును త్వరగా ఛేధించాలని పోలీసు అధికారులకు ఆదేశం







కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాపయ్యపట్టపుపాలెం వద్ద మహిళా హత్య కేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటామని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలియజేశారు. మంగళవారం నేర స్థలాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. మృతురాలి బంధువులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. మృతురాలి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని ఈతముక్కల గ్రామానికి చెందిన కొండూరి రవణమ్మ (38) అనే మహిళ రాజుపాలెం-పట్టపుపాలెం అనురాధ హేచరీలో గత రెండు నెలల నుండి వంట మనిషిగా పనిచేస్తూ ఈనెల 12వ తేదీన రోజువారీగా వంట చేయుటకు అనురాధ హేచరీకు వెళ్లి పని ముగించుకొని అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఇంటికి బయలుదేరారు. ఎంతసేపటికి ఆమె ఇంటికి రాకపోయేసరికి తన పిల్లలు, వాళ్ళ బంధువులు చుట్టుపక్కల ప్రాంతాలను వెతుకుతున్న క్రమంలో ఈనెల 15వ తేదీన ఉదయం సుమారు 10.30 గంటలకు చెంచు పాపయ్యపట్టపుపాలెం వద్ద ఉన్న ఏపీ హేచరీ సమీపంలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. కొత్తపట్నం పియస్ పరిధిలో చెంచుపాపయ్య పట్టపుపాలెం దగ్గర 12వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 15వ తేదీ ఉదయం 10.30 గంటల సమయంలో హత్య కేసుగా నమోదు కాబడిన నేర స్థలమునకు మంగళవారం జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, హేచరీలను పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, మృతురాలి బంధువులు, గ్రామస్థులను జరిగిన సంఘటపై ఆరా తీశారు. బాధితులను పరామర్శించి వారికి న్యాయం చేస్తామన్నారు. ఘటనా స్థలం వద్ద ఉన్న అన్ని ఆధారాలను జాగ్రత్తగా సేకరించి భద్రపరచాలని, చుట్టుపక్కల ప్రాంతాలలోని అనుమానాస్పద వ్యక్తులను విచారించాలని, కొత్త వ్యక్తుల సమాచారం, ఖాళీ ఇల్లు మరియు ప్రదేశాలను పరిశీలించాలని, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కీలక ఆధారాలు సేకరించాలని, ఈ కేసు త్వరితగతిన ఛేధింపునకు అవసరమైన పలు సలహాలు, సూచనలు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కేసు కు సంబంధించి ఇప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపామని, ప్రత్యేక దర్యాప్తు బృందాలనును ఏర్పాటు చేశామని, కేసును అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామన్నారు. అన్ని సాక్షాదారాలను సేకరిస్తున్నామని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేసు ఛేదిస్తామని, వీలైనంత త్వరగా నిందితులను పట్టుకొని వారికి శిక్ష పడేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, డిఎస్‌బి డిఎస్పీ బి.మరియాదాసు, ఒంగోలు టు టౌన్ సిఐ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సిఐ లక్ష్మణ్, ఒంగోలు రూరల్ సిఐ వి. శ్రీనివాసరెడ్డి, కొత్తపట్నం ఎస్సై సాంబశివ రావు, ఎస్ఎన్ పాడు ఆంజనేయులు , సిబ్బంది ఉన్నారు.

# గొట్లగట్టులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మండలం లోని గొట్లగట్టు గ్రామంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసి చూపిన మార్గము అనుసరణీయమని అన్నారు.లోక రక్షకుడు ఏసు మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి కార్యక్రమంలో.ముఖ్య ప్రసంగికులు రెవరెండ్ పురుషోత్తం ,రెవరెండ్ గుర్రం శేఖర్ ,పాస్టర్ అసోసియేషన్ నాయకులు నిసినం ఇమ్మానియేల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడబలిమి వెంకటేశ్వరరావు, బొడ్డు సతీష్,బడేసా,రెహనాబాను,నాగరాజు, సంఘ సేవకులు కరిముల్లా బేగ్,స్వామి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంప్రసాద్ బిస్మల్ 96వ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఉద్యమ విప్లవ వీరులు మాతృదేశ విముక్తి కోసం తమ యవ్వన జీవితాన్ని దేశం కోసం అర్పించిన అశపాకుల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మల్ 96వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలులోనే మంచి పుస్తకం షాపు దగ్గర



జరిగింది. కాకోరి కుట్ర కేసులో ఉరి తీయబడిన విప్లవ వీరులకు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు బ్రిటిష్ సామ్రాజ్యవాదం కబంధ హస్తాల నుండి దేశ విముక్తి కోసం అశ్వాకుల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్ తమ ప్రాణాలర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి సర్దార్ సిపిఐ నాయకులు పివిఆర్ చౌదరి, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పేరయ్య, విశ్వ మానవ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కొటారి జనార్ధన్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు, ప్రజాస్వామ్యవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, సీనియర్ కమ్యూనిస్టు లింగ వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు వేజెండ్ల శివరావు, బౌద్ధ ప్రచార నాయకులు సుబ్బారావు, బహుజన నాయకుల ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

## 2.50 లక్షల నగదు 10 సవర్ల బంగారం అపహరణ

అద్దంకి, మేజర్ న్యూస్: ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన అద్దంకి పట్టణంలోని వాసవి నగర్ లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు వాసవి నగర్ కు చెందిన మక్కెన రాంబాబు రమాదేవి దంపతులు సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి బ్రహ్మంగారిమఠం వెళ్లారు. అక్కడ నుంచి సాయంత్రానికి శ్రీశైలంలో దర్శనం చేసుకుని రాత్రికి మొలకాపురంలోని బంధువుల ఇంటికి చేరుకున్నారు. అక్కడ నుంచి ఉదయం 6:30 సమయంలో వాసవి నగర్ లోని స్వగృహానికి చేరుకోగా ఇంటి తలుపులు తీసి ఉన్నట్టు గమనించారు. లోనికి వెళ్లి



చూడగా బీరువాలోని వస్తువులందరూ చిందరవందరగా పడి ఉండటం చూసి దొంగతనం జరిగినట్లుగా నిర్ధారించుకుని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు దొంగతనం జరిగిన ఇంటికి చేరుకుని లోపల అంతా పరిశీలించారు. క్లూస్ టీం పిలిపించి వేలిముద్రలు సేకరించారు. బీరువాలోని 2.50 లక్షల నగదు, పది సవరణ బంగారం దొంగతనానికి గురైనట్లు బాధితుడు తెలిపాడు. బాధితుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# 'మద్దాళి' కి అభినందనల వెల్లువ

## - టాలెంట్ ఆఫ్‌ది ఇయర్ 2023 నాన్‌స్టాప్ టెన్ రికార్డ్సుతో పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సమాజ సేవలో తన వంతు బాధ్యతగా నిర్విరామంగా సేవలు చేస్తున్న డా.మద్దాళి మాధవరావు కృషిని ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేశారు. చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మద్దాళి మాధవరావుకు హైదరాబాద్‌లో మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో టాలెంట్ ఆఫ్ ది ఇయర్ 2023 నాన్ స్టాప్ టెన్ రికార్డ్సు అటెంపెట్ అవార్డును అందుకున్నారు. భారతీయ విద్యాభవన్‌లో జరిగిన మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల జాతీయ సేవా



పురస్కారాల వేడుకల్లో భాగంగా అరుదైన గౌరవం డా. మద్దాళి మాధవరావుకు దక్కింది. మయూరి ఆర్ట్స్ సంస్థ నిర్వహకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డా.మద్దాళి మాధవరావును ఘనంగా సన్మానించి పురస్కారం అందేశారు. ముఖ్యఅతిదిగా తెలుగు ఫిలిం చాంబర్ అండ్ సిఎండి స్వర్ణ విహార్ గ్రూప్స్ వైస్ చైర్మన్ లయన్ డాక్టరు. సాయి వెంకట్ మరియు విశ్వం వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధి టి.సుభాషిణి, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రతినిది సి.హెచ్.వెంకటాచారి, అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిది బి.నరేంద్ర గౌడ, కోహినూర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిది ఏ.గంగాధర్, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిది లయన్ విజయ్ రంగా, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రతినిధి జి.వి.సోమయాజులు, గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్సు, ప్లాటినం బుక్ ఆఫ్ రికార్డ్సు, స్టేట్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిది ఎం.విజయలక్ష్మి, డైమండ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల ప్రతినిది ఎస్.సత్యానారాయణ, గోల్డెన్ స్టార్ ప్రపంచ రికార్డ్సు సంస్థ ప్రతినిది సాయి ప్రియ చేతల మీదగా డా.మద్దాళి మాధవరావును ఘనంగా సత్కరించి సన్మానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మద్దాళి మాధవరావు మాట్లాడుతూ తనకు అవార్డులు రావటం ఎంతో అనందంగా ఉందని, అవార్డులు మరింత బాధ్యతను పెంచిందన్నారు విలేకర్లకు తెలియజేశారు. మద్దాళి మాధవరావుకు"టాలెంట్ ఆఫ్‌ది ఇయర్ 2023 నాన్‌స్టాప్ టెన్ రికార్డ్సు"తో పురస్కారంతో పట్టణంలోని పలుస్వచ్ఛంద సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్యశ్రీ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ చికిత్సల వ్యయ పరిమితిని రూ.25లక్షలకు పెంచిన నేపథ్యంలో కొత్త ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద మంగళవారం కమిషనర్ ఎస్. మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిగారు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడంతోపాటు ఆసుపత్రి ఖర్చులు భారంకాకుండా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీపరిమితిని పెంచారని అన్నారు. కార్యక్రమలో అధికారులకు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలను అందించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



సూచించారు. మంగళవారం ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆసుపత్రినుంచి అందిస్తున్న సేవలను అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి

### - కెవిపిఎస్ ఆంధ్రా మాల్యాద్రి డిమాండ్

కందుకూరు, మేజర్‌న్యూస్:అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండివైఖరిని వీడి వారికి న్యాయం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రా మాల్యాద్రి డిమాండ్‌చేశారు. కందుకూరులో జరుగుతున్న అంగన్వాడిల



సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీదమొండి వైఖరి అవలంబిస్తుందిఅది సరైనది కాదని తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం సమ్మె చేస్తున్న అంగన్వాడీల పై నిర్బంధాన్ని ఉపయోగిస్తూ అంగన్వాడీల సెంటర్ల తాళాలు పగలగొడతామని సచివాలయం ఉద్యోగస్తులు ద్వారా స్కూలు నడుపుతామని భయభ్రాంతులను చేయటం సరైనది కాదు అని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఉంటామని కెవిపిఎస్ గా సంపూర్ణంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, ఎస్ఏ గౌస్, సిఐటియు ఉలవపాడు బాధ్యులు జీవి కుమార్ బీవీ వార్డెన్ గారు ఎస్ సరస్వతి ప్రభావతి అనురాధ ఎస్.కె రహమతుల్లా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గుర్రం శింగయ్య

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన గుర్రం శింగయ్యకు రాష్ట్ర వైయస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడిన సందర్భంగా కందుకూరు పట్టణ వైయస్సార్ సీపీ కార్యాలయములో



శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ గుర్రం సింగయ్య కుటుంబానికి తమ కుటుంబాని కి మొదటినుంచి సంబంధాలు ఉన్నాయని శింగయ్య తండ్రికి మా తండ్రికి మంచి సంబంధాలు ఉన్నాయని అదే సంబంధం నేడు కూడా కొనసాగుతుందని అన్నారు. వైయస్సార్ సీపీ వాణిజ్య విభాగంలో శింగయ్య కు సముచిత స్థానం లభించిందని అన్నారు. నిబద్ధతతో పనిచేసే ఆ పదవికి వన్నె తేవాలని ఎమ్మెల్యే సూచించారు . శింగయ్య మాట్లాడుతూ తనకి పదవి రావడానికి కారణమైన ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డికి, శాసనసభ్యులు మహీధర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురారి శెట్టి వెంకట సుబ్బారావు, మురారి శెట్టి శ్రీకాంత్ , శ్రీను, కందగడ్ల వెంకటేశ్వర్లు, కోట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వీధిలో ట్రాఫిక్‌పై ప్రత్యేక చర్యలు

పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణంలో తహసిల్దార్ వీధిలో కార్యాలయం పని వేళల్లో



ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఎస్సై వెంకట సైదులు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టటం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు మంగళవారం రోడ్డును పరిశీలించారు. వాహనదారులు, దుకాణదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వరరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఖాదర్‌బాష పాల్గొన్నారు.

## 24వ డివిజన్‌లో పర్యటించిన 'జనచైతన్య' యాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా 65వ రోజు జనచైతన్య యాత్రలో భాగంగా ఒంగోలులోని 24వ డివిజన్‌లోనీ వంట కాలనీలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకం జనసేన నాయకులతో మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో పెరిగిన ధరలతో మేము జీవనం సాగించడం చాలా కష్టంగా మారిందన్నారు. అలానే పడకేసిన పారిశుధ్యంతో రోగాల బారిన పడుతున్నామని పట్టించుకునే నాధుడు లేడని వాపోయారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పాటు కాబోయే ప్రభుత్వంలో మన ప్రాంత అభివృద్ధికి కచ్చితంగా పాటుపడతామని, కీలకమైన సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే తీర్చేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ



కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, జనసేన నాయకులు అరవింద్ బాబు ముత్యాల, చెన్ను నరేష్, నరసింహారావు, రాఘవ చంగళశెట్టి, గలగల పవన్, జనసేవ శ్రీనివాస్, యాదల సుధీర్, అవినాష్ పర్చూరి, తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని పిఏ కృష్ణారెడ్డి సహకారం మరువలేనిది

### - ఘనంగా సన్మానించిన విజయభాను

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పిఏ కృష్ణారెడ్డి సహకారం మరువలేనిదని ఏ.పి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈదర విజయభాను కొనియాడారు. మంగళవారం ఒంగోలులోని యం.ఆర్.ఓ కార్యాలయంలో ఏ.పి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కృష్ణారెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈదర విజయ భాను మాట్లాడుతూ సంఘ కార్యకలాపాలకు ఎంతో తోడ్పాటును



అందిస్తున్నారని తెలిపారు. సంఘ పక్షాన దళితుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే సమయంలో తమ సంఘానికి వారధిగా పని చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇంకా భవిష్యత్తులో మా సంఘానికి ఇలాంటి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సంఘానికి తమ సహాయ సహకారాలు అందిస్తానని కృష్ణారెడ్డి తెలిపారు.

## ముక్కోటి కరపత్రాలు ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో 23వ తేదీన ముక్కోటి సందర్భంగా ముక్కోటి కరపత్రమును దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి డి. రజనికుమారి, ధర్మకర్తలమండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు,



పుచ్చకాయల గోవర్ధనరెడ్డి, నెమ్మాని హరిప్రియ దేవి, సూపర్ బజారు డైరెక్టర్ వి. మురళి, అర్చకస్వాములు పి. రామానాధాచార్యులు, కేవీల్ శర్మావధాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముక్కోటి ఏర్పాట్లు క్యూ లైన్స్ నిర్వహణ, భక్తులకు సదుపాయాలు, ఉత్తరద్వారం ఏర్పాట్లు పరిశీలించినారు. దర్శనమునకు వచ్చిన ప్రతి భక్తునికి 2024 సంవత్సర క్యాలండరును ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

## మహిళల ఆరోగ్యానికి సూట్ కేర్ నెట్ వర్క్

చీరాల, మేజర్ న్యూస్: సూట్ కేర్ నెట్ వర్క్ సంస్థ మహిళల ఆరోగ్యానికి అండగా ఉంటుందని మహిళా ఎస్సై అరుణజ్యోతి మరియు ఉమెన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ సూచించారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పొలిమేర రోడ్డులోని రైట్ హాస్పటల్‌లో మహిళలకు ఉచిత వైద్యం అందించే ఉద్ధేశ్యంతో అవగాహన



సదస్సును నిర్వహించి, ర్యాలీ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివరావు, డాక్టర్‌ప్రశాంత్, డాక్టర్ నాగూర్‌బాబు, డాక్టర్ చంద్రశేఖర్, అమెరికన్ డెలిగేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

### - యంపిడిఓ రామచంద్రరావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని యంపీడిఓ రామచంద్రరావు అన్నారు. మంగళవారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను సైన్స్ ప్రదర్శనను అధికారులు తిలకించి అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి వారికి నాణ్యమైన విద్యాబోధన చేసి అన్నిరంగాల్లో రాణించే విధంగా కృషిచేయాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం



విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుని నాడునేడు, జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, అమ్మఒడి తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచినట్లు అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించారు. మండలస్థాయి సైన్స్ ప్రదర్శనలో మొదటి స్థానంలో అంబవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, రెండవస్థానంలో చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, మూడవ స్థానంలో సిఎస్ పురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, యంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పట్ల డాక్టర్ పాలేటి ఔదార్యం

చీరాల, మేజర్ న్యూస్: మాజిమంత్రి డాక్టర్ పాలేటి పేదల పట్ల చూపుతున్న ఔధార్యం ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. స్థానిక హయ్యర్‌పేటలోని పేదలకు డాక్టర్ పాలేటి రామారావు ఆర్థిక సాయంతో సమకూర్చిన నూతన వస్త్రాలను పేదలకు దేవరపల్లి బాబురావు చేతుల మీదుగా



బహూకరించారు. ముందుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవరపల్లి బాబురావు మాట్లాడుతూ డాక్టర్ పాలేటి రామారావు పేదలకు సాయం చేయడంలో ముందంజలో ఉంటారని ప్రశంచారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ముత్యాల శ్యాంబాబు, దేవరపల్లి హేమలత, దేవరపల్లి దావీదు, సలగల సుగుణమ్మ తదితర క్రైస్తవ సోదరీ, సోదరీమణులు, దైవ సేవకులు పాల్గొన్నారు.

# అద్దంకి విజయాన్ని సీఎంకు కానుకగా ఇద్దాం: సుబ్బారెడ్డి

అద్దంకి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో అద్దంకిలో విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి అన్నారు. సింగరకొండ రహదారిలోని కూకట్ల కన్వెన్షన్ నందు వైకాపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవి సుబ్బారెడ్డి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూకట్ల కన్వెన్షన్ నందు జరిగిన సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి హనిమి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా, అవినీతికి తావు లేకుండా ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గ్రామాలలోనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ ఒంటి సదుపాయాలు కల్పించి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారని అన్నారు. ఉన్నత విద్య కై అమ్మ ఒడి, విద్యా దీవెన, విదేశీ విద్య, ఇంగ్లీష్ మీడియం లో బోధన వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలు ఉన్న పరిమితిని 25 లక్షలకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే తిరిగి మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అందుకోసం అందరం కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. మరో మూడు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో 175 సీట్లలో విజయం సాధించాలన్నారు. కొద్ది తేడాతో గత ఎన్నికల్లో అద్దంకిలో ఓడిపోవడం జరిగిందని రానున్న ఎన్నికల్లో అద్దంకిలో ఘన విజయం సాధించడమే లక్ష్యమని అన్నారు. పల్నాడు జిల్లాకు చెందిన హనిమి రెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అద్దంకి ఇన్చార్జి గా నియమించారని ఆయనకు కార్యకర్తలందరూ అండగా ఉండి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న బాచిన కృష్ణ చైతన్య తోనూ మాట్లాడటం జరిగిందని, మరొకసారి మాట్లాడి అతని సహాయ సహకారాలు కూడా తీసుకోవడం జరుగుతుందని అందరి సహకారంతో అద్దంకిలో హనీమిరెడ్డిని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.





## ప్రజా రవాణా మౌలిక సదుపాయాలు, వినియోగం పెంపునకు చర్యలేవి: ఎంపీ మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా రవాణా మౌలిక సదుపాయాలు, వినియోగం పెంపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో ప్రజా రవాణా వాటా తరుగుదల అంచనా, కారణాలు, తలసరి బస్సులు, సామూహిక వేగవంత రవాణా వ్యవస్థలు వినియోగం , సామర్థ్యం, ప్రజా రవాణా మౌలిక సదుపాయాల, వినోయోగం ప్రోత్సాహానికి ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయక మంత్రి కౌశల్ కిశోరే వివరణ ఇచ్చారు. దేశంలో ప్రజా రవాణా వాటాను ప్రోత్సాహించి మెరుగుపరచుటకు, రాష్ట్రాలు, పట్టణాలు, స్థానిక సమస్థలకు సులువుగా ఉండేదానికి '2006 నేషనల్ అర్బన్ ట్రాన్స్ పోర్ట్ పాలసీ'ని కేంద్రం ప్రకటించడంతో పాటు, మెట్రో రైల్, పి.ఎం.ఇ. బస్ సేవ, నేషనల్ ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ పాలసీలను కేంద్రం జారీ చేసిందని తెలిపారు. దీంతో కేంద్ర, రాష్ట్రాలు సేకరించిన వివరాల ప్రకారం దేశంలో ప్రజా రవాణా వాటా 2019-20లో కంటే 2021-22లో పెరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 8,45,80,777 జనాభాకు 2,13,604 బస్సులు వున్నాయని, దేశంలో మొత్తంలో 20 పట్టణాలలో 905 కి.మీ మేర మెట్రో రైల్ సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, ఒక కోటి మంది ఈ మెట్రో రైళ్ళలో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి పరచుటకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు నిర్దేశించిన పలు పథకాలు, కార్యక్రమాలు, విధాన పనులు, సలహాలు అమలు చేయుచున్నదని, అందులో మెట్రో రైల్ పాలసీ, నేషనల్ ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ పాలసీ, అండర్ బస్సు ఫండింగ్ స్కీం, పి.ఎం.ఇ. బస్సు సేవ స్కీములు ముఖ్యమైనవని, వీటి వలన జనాభాకు సరిపడు బస్సులు ఏర్పాటు, మెట్రో రైల్ వ్యవస్థ ప్రణాళికలు, పనుల అమలు, కేంద్ర ఆర్థిక సహాయానికి రాష్ట్రాల ప్రతిపాదనలు, కేంద్ర మార్గదర్శకాలు పొందుట, కేంద్ర ఆర్థిక సహాయంతో బస్సుల కార్యకలాపాల పెంపునకు సంబంధించిన అన్ని విషయాలతో ప్రజా రవాణా మౌలిక సదుపాయాలూ, వినియోగం బాగా అభివృద్ధి చెందునని కేంద్ర మంత్రి తెలియజేసినట్లు పత్రికా ప్రకటన ద్వారా ఒంగోలు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి తెలియజేశారు.







## 'యువగళం' సభకు వేళాయే

### తరలివెళ్లిన దామచర్ల, ఎరిక్షన్, టిడిపి బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు విజయనగరం జిల్లాలో పోలిపల్లిలో జరగనున్న యువగళం పాదయాత్ర ముగింపు సభకు జిల్లా నుండి తెలుగు తమ్ముళ్ళు తరలివెళ్లారు. ఒంగోలు నుండి 'యువగళం నవశకం' కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరక్షన్ బాబు రైల్లో వెళ్లారు. టిడిపి కార్యాలయం నుండి తెలుగు తమ్ముళు ళ ట్రావెల్స్ ద్వారా తరలివెళ్లారు.







## ప్రథమస్థానంలో ప్రకాశం 104 సేవలు

### అభినందనలు తెలియజేసిన కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అరవిందో సంస్థ నిర్వహించే 108, 104, 102 తల్లి బిడ్డ ఎక్సప్రెస్ అందించిన సేవలకు గాను పాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాలలో అరవిందో సంస్థ నిర్వహించిన 26 జిల్లాల రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రకాశం జిల్లా 104 సర్వీస్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది, 104 సర్వీసు ద్వారా ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో మరింత విస్తృత సేవలను ప్రజలకు అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అరవిందో సంస్థకు అభినందనలు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 108, 104, 102 తల్లి బిడ్డ ఎక్సప్రెస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 104 సర్వీసు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా గ్రామాలలో అసంక్రమణ వ్యాధులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వారికీ సరి అయిన చికిత్యను అందించడం జరుగుతుంది. అదే విధంగా 102 తల్లి బిడ్డ ఎక్సప్రెస్ ద్వారా ప్రసవించిన తల్లి బిడ్డలను సురక్షితముగా వారి వారి స్వగ్రామములకు ఉచితంగా రవాణా సౌకర్యము ప్రభుత్వం కలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మాధవీలత, అరవిందో సంస్థ ప్రకాశం జిల్లా మేనేజర్స్ విజయకుమార్, ఎస్.కె జిలాని, ఓ.యు.లు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రద్ధతో చదివి పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలి

### ఒంగోలు, కొండేపి, దర్శి సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లోఅవగాహన సదస్సు

### పదో తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సూచన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాఠ్యాంశాలను సమగ్రంగా చదవడంతో పాటు చదివిన అంశాలను పబ్లిక్ పరీక్షలలో ఇచ్చిన ప్రశ్నలకు తగినట్లుగా జవాబుల రూపంలో రాయడం కూడా ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఇప్పటి నుంచే ఈ దిశగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఒంగోలు, కొండపి, దర్శి పరిధిలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానంపై అవగాహన కల్పించడానికి మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో స్టడీ క్యాంపు నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే టీచర్లకు సదరు విద్యార్థులెవరో తెలియదని, విద్యార్థుల నైపుణ్యాన్ని బట్టే వారు మార్కులు వేస్తారని చెప్పారు. పాఠ్యాంశాల పట్ల నైపుణ్యం పెంచుకోవడంతో పాటు వాటిని జవాబుల రూపంలో సరిగ్గా వ్యక్తపరచడం కీలకమన్నారు. ఇందుకోసం రైటింగ్ స్కిల్స్ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పబ్లిక్ పరీక్షలకు 88 రోజుల గడువు ఉన్నందున ఇప్పటి నుంచే ప్రతిరోజూ కనీసం 15 నిమిషాల పాటు వివిధ ప్రశ్నలకు జవాబులు రాయడం సాధన చేయాలని కలెక్టర్ సూచించారు. చిత్రపటాల రూపంలో జవాబులను రాయడంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఒక అంశానికి సంబంధించి ఏయే రూపాలలో ప్రశ్నలు అడిగే అవకాశం ఉందో ముందుగానే గుర్తించి ఆ విధంగా జవాబులు రాసేలా విద్యార్థులను సమాయత్తం చేయాలని టీచర్లను ఆదేశించారు. సంవత్సరంపాటు చదివిన పాఠ్యాంశాల నుంచే పబ్లిక్ పరీక్షలలో ప్రశ్నలు వస్తాయి కాబట్టి భయపడకుండా సన్నద్ధమవ్వాలని, ఉన్న సమయాన్ని ప్రణాళికాబద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులలో కలెక్టర్ ధైర్యం నింపారు. డి.ఈ.ఓ. వి.ఎస్. సుబ్బారావు మాట్లాడుతూ మెరుగైన ఫలితాలు సాధించేలా వంద రోజుల ప్రణాళికతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ విద్యాధికారి సామా సుబ్బారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సురేష్ కన్నా, మైనార్టీ కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



